1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ -వేములపల్లి



డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) 21 జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు.మహిళలు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోడి రెక్కవెంకన్న, పెంటమల్ల సుకన్య, ఇన్నయ్య పాల్గొన్నారు.

యువత సేవ భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ- చిట్యాల



యువత సేవాభావాన్ని పెంపొందించుకోవానలి బీజేపీ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ అన్నారు. రోడ్డు వెంట ఎంతో మంది అన్నార్థులకు అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్న చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల మహేష్ యాదవ్‌ను గురువారం ఆయన సన్మానించారు. మెమెంటో బహుకరించి, రెండు వెయ్యిల రూపాయలు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత సేవకార్యక్రమాలను చేపట్టాలని కోరారు. మానవసేవే మాధవసేవ అనే నానుడి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిట్ సొల్యూషన్ డైరెక్టర్ గంజీ శ్రీరామ్, తెలుపునూరి మహేష్, కురుపటి చంటి, దండంపల్లి శివప్రకష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉదయిస్తున్న సముద్రం

- బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధం
- 18 ఏండ్లుగా ఆగుతూ.సాగుతూ ఈనెల 28 ప్రారంభం
- ఇంకా పూర్తికాని కుడి, ఎడమ కాల్వల భూసేకరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

లక్ష ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో2007 సెప్టెంబర్ 4న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నార్కట్‌పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. పానగల్ రిజర్వాయర్ నుంచి బ్రాహ్మణవెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోనికి ఎత్తిపోసి, నల్లగొండ నార్కట్‌పల్లి చిట్యాల, మునుగోడు, రామన్న పేట శాలిగౌరారం, కట్టంగూరు మండలాల్లో 107 గ్రామాలకు తాగునీటితో పాటు ఒక లక్షఎకరాలకు సాగు నీరు అందుతుంది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు తొలుత రూ.699 కోట్లుగా అంచనా వేసి రూ.547కోట్లకు అనుమతి పరిపాలనాఇచ్చారు. 2008లో సాంకేతిక అనుమతి పొంది 17 ఏళ్లుగా ఆగుతూ సాగుతూ.. ఊరిస్తూ ఇప్పటికీ ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో అయినప్పటికీ కుడి ఎడమ కాలువల భూసేకరణ 60 శాతం పనులతో నత్తనడకన సాగుతోంది. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో కాలువ భూ సేకరణ మినహా పూర్తిస్థాయిలో ప్రాజెక్టు పూర్తి ఆ వ్వడంతో 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఉదయ



సముద్రం ఉదయిస్తూ ఈనెల 28న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. దీంతో రైతులకు ఆశలు చిగురిస్తున్నాయి.

ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి ఇలా....

ఉదయసముద్రం (పానగల్) రిజర్వాయర్ నుండి 6.900కి.మీ. పొడవులో అప్రోచ్ కాలువ తవ్వకం పనులు, హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి కాగా, అప్రోచ్ కాలువ లైనింగ్ పనులు పూర్తి అయ్యాయి. తవ్వకం పనులుపూర్తికాగా,పంపుల నిర్మాణం, దానికి సంభందించిన పనులన్నీ పూర్తిఅయినవి. పంప్ హౌస్ నుండి బ్రాహ్మణవెల్లెంలబ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు సుమారు 1.120 కి.మీ.పొడవులో వాలు సొరంగం, డెలివరీ మెయిన్స్ పనులతోపాటు సిస్టర్న్ పనులు కూడా పూర్తి అయ్యాయి. .బ్రాహ్మణవెల్లెంల గ్రామం వద్ద 0.302 టీఎంసీలసామర్థ్యంతో 3.655 8.50. పొడవులోనిర్మిస్తున్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులన్నీ పూర్తయ్యాయి.ఈ రిజర్వాయర్ నుండి ప్రారంభమయ్యే కుడి, ఎడమ ప్రధాన కాలువల తవ్వకం పనులు చురుకుగా సాగుతున్నాయి. 6.500 కి.మీ. పొడవుగల ఎడమ ప్రధానకాలువ కింద 43,000 ఎకరాలకు, 25.530 కి.మీ.పొడవుగల కుడి ప్రధాన కాలువ క్రింద 57,000 ఎకరాలకుసాగు నీరందించడానికి అవసరమైన డిస్ట్రిబ్యూటరీ, మైనర్,సబ్- మైనర్ నెట్వర్క్ పనులు జరుగుతున్నవి.

ఇంకా పూర్తికాని కుడి, ఎడమ కాలువల భూసేకరణ..

కుడి, ఎడమ కాలువల కోసం 3847 ఎకరాలు భూ సేకరణ చేయాల్సిఉండగా గతేడాది కి 1750 ఎకరాలుమాత్రమే



సేకరించారు. ఇంకా 2097ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది.భూసేకరణలో జాప్యం ఈ పథకంప్రధాన సమస్యగా మారింది. ఈ స్కీమ్‌యొక్క మొత్తం ఆయకట్టు 1,00,000 ఎకరాలఆయకట్టుకు అవసరమైన భూసేకరణ" మొత్తం 3847 ఎకరాలకుగాను గతేడాది 1750 ఎకరాలు సేకరించగామరో 2395 ఎకరాల సేకరణ వివిధ దశలలో కొనసాగుతున్నది.ఇందులో కుడి కాలువ 1,898 ఏకరాలకుగాను 254 ఎకరాలు సేకరించారు. ఎడమ కాలువ పనులకి 1080 ఏకరాలకి సేకరించారు.ఈ పథకం (ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) 2008లో ప్రారంభించారు.ప్రధాన ఎడమ కాలువ తవ్వకపు పనులు - 57.32 శాతం,ప్రధాన కుడి కాలువ తవ్వకపు పనులు - 20శాతం ,(6.900-17,525 కి.మీ) - 100శాతం, అప్రోచ్ కాలువ తవ్వకపుపనులు-100శాతం, సర్జ్ పూల్ పనులు-100శాతం, పంప్ హౌస్, సంబంధిత పనులు- 100శాతం, ప్రెస్సర్ మెయిన్ పనులు-100శాతం,డెలివరీ సిస్టర్న్ - 100శాతం, మొత్తంగా పనులుపూర్తి అయినవి.

లక్ష ఎకరాలకు సాగునీరు ఇలా...

బ్రాహ్మణవెల్లెంల గ్రామం వద్ద 0.302 టీఎంసీల ఎల్బీసీ ప్రాజెక్టు యొక్క ప్రధాన కాలువకు ఎగువ భాగాన సామర్థ్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏఎంఆర్ ఎస్-మునుగోడు (10,270 ఎకరాలు), నల్లగొండ (24,469ఎకరాలు), నకిరేకల్ (62,477 ఎకరాలు), తుంగతుర్తి (2,784 ఎకరాలు) శాసనసభ నియోజకవర్గాలలో గలమునుగోడు(10,270 ఎకరాలు), నల్లగొండ(24,469 ఎకరాలు),(33,773) నార్కట్ పల్లి ఎకరాలు),చిట్యాల (5,595 ఎకరాలు), రామన్నపేట



(2,496ఎకరాలు), శాలిగౌరారం (2,784 ఎకరాలు), కట్టంగూరు(20,614 ఎకరాలు) మండలాలలో 107 గ్రామాలకు తాగునీటితో పాటు ఒక లక్ష ఎకరాలకు సాగునీటినిఅందించే ప్రధాన ఉద్దేశంతో ఉదయసముద్రం ఎత్తిపోతల18.11 కోట్లు, అనుబంధ ఒప్పందం 2సెప్టెంబర్2016-17 01.07.2016, అగ్రీమెంట్ మొత్తం రూ.483.944 కోట్లు జరిగింది. అగ్రిమెంట్ మొత్తం 483,944కోట్ల రూపాయలు కాగా గత ప్రభుత్వ కాలంలో 2014వరకు 195.55 కోట్ల పనులు కాగా బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో2014 నుండి నేటి వరకు 145.01 కోట్లు పనులతో మొత్తం 03.09.2022 నాటికి రూ.450.56 కోట్ల పనులు(72 శాతం) పూర్తి చేయగా మిగిలిన పనులుపూర్తిచేయుటకుగాను ప్రభుత్వం నుండి ఈఓటీ అనుమతులు పొందారు. రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల భూసేకరణ కొనసాగుతుందని ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మించడానికి 240 కోట్ల రూపాయలు ఇంకా కావాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. పానగల్ రిజర్వాయర్ నుంచి బ్రాహ్మణవెల్లెంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోనికి ఎత్తిపోసి, నల్లగొండ నార్కట్‌పల్లి చిట్యాల, మునుగోడు, రామన్న పేట శాలిగౌరారం, కట్టంగూరు మండలాలలో 107 గ్రామాలకు తాగునీటితో పాటు లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుంది. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు విలువ ప్రకారం అంచనా 678.35 కోట్లు గాను పనులు పూర్తి చేయటానికి,భూసేకరణకి దాదాపుగా 240 కోట్లు అవుతాయనీ,సవరించిన అంచనా విలువ పర కారం 678.35కోట్లు పనులు పూర్తి చేయటానికి భూసేకరణకిదాదాపుగా 240 కోట్లు అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏ ఎంఆర్ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కుడి కాలువకు అనుసంధానంగా ఉన్న బ్రాహ్మణ వెల్లెంలఉదయ సముద్రం ప్రాజెక్టు ఈ ఏడాది మే 3న ప్రాజెక్టుకునీటి విడుదల చేసేందుకు తొలుత అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. అధికారికంగా ఉదయ సముద్రం ప్రాజెక్టుకు గతేడాది 72 గంటలు అధికారులు. ట్రయల్ రన్ నిర్వహించి వదిలేశారు. . రెండు మాసాలుగా పూర్తిస్థాయిలో రెండు మోటార్లను నడుపుతూ30శాతం నీటితో పంప్ హౌస్ నింపారు .బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కృష్ణానది పరివాహక ప్రాంతంతో అనుసంధానం చేయబడి పానగల్ రి జర్వాయర్ నుంచి సొరంగం ద్వారా చౌడంపల్లి సంపు వరకు నీటిని అందించి అక్కడి నుంచి సర్జ్ పూల్ లోఎత్తిపోసే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఈ ఏడాది విస్తారంగా కురవడంతో వర్షాలతో ఉదయ సముద్రంలోకి భారీగా నీరు చేరింది.

మిర్యాలగూడకు మెడికల్ కళాశాల మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్
- ఆస్పత్రి అభివృద్ధికి కృషి :ఎంపీ రఘువీర్‌రెడ్డి
- డయాలసిస్ మిషన్ల ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ కి మెడికల్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం స్థానిక ఏరియాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు డయాలసిస్ మిషన్లను ఎంపీ రఘువీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మాట్లాడుతూ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్లు ఉన్నాయని అవి సరిపోకపోవడంతో అదనంగా ఐదు మిషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో దాతల సహకారంతో 15 లక్షలతో ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అదనంగా డయాలసిస్ మిషన్లు మంజూరు చేయించిన దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ రఘువీరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి మిర్యాలగూడలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా ఆస్పత్రికి దీటుగా మిర్యాలగూడ ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు నిధులు అందిస్తానని చెప్పారు.అలానే మిర్యాలగూడ లో ఇండస్ట్రీస్ అధికంగా ఉన్నందున ఇక్కడ ఈ ఎస్ ఐ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్ పట్టణ అధ్యక్షులు నూకుల వేణుగోపాల్ రెడ్డి, గాయ ఉపేందర్ రెడ్డి, పొదిలా శ్రీనివాస్, నాగలక్ష్మి, అనిత, ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై 26న జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు

నవతెలంగాణ- క్లాక్ టవర్



కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు నవంబర్ 26న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి , ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఐఎన్‌టీయూసీ ఆఫీసులో సీఐటీయూ, ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారులకు వచ్చినబీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుందన్నారు. నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలపడుతూ మన జాతి వనరులను, సంపదను లూటీ చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని, డీజిల్ ,పెట్రోల్ వంటగ్యాస్ ,ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలను నడ్డి విరిచిందని అన్నారు. అనేక త్యాగాలు రక్త తర్పణంతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మారుస్తూ పార్లమెంట్లో ఎలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, దేశవ్యాప్తంగా కనీస వేతనం 26,000, పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీని రద్దు చేయాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించే హామీ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి 200 రోజుల పని దినాలు, రోజు కూలి 600 ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ,నవంబర్ 26న అన్ని మండల కేంద్రాలలో ,జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలో అన్ని యూనియన్ల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినుద్దీన్ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండేపల్లి సత్తయ్య ,వివిధ కార్మిక సంఘాల నాయకులు నర్సింహారెడ్డి ,పెంజర్ల సైదులు, నరేష్ రెడ్డి ,సహదేవులు, తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో .. హై'డ్రామా'

- ఫ్ల కార్డులతో కాంగ్రెస్ కౌన్సిలర్లు నిరసన
- హాజరుకాని బీఆర్ఎస్ కౌన్సిలర్
- కోరం లేక సమావేశం వాయిదా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం హై డ్రామాతో ముగిసింది. గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశాన్ని బైకాట్ చేసి ఫ్ల కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా వేశారు. ఎమ్మెల్యేకు తెలియకుండా సమావేశం ఎలా పెడతారని కాంగ్రెస్ కౌన్సిలర్లు మండిపడ్డారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై చైర్మెన్ ఇప్పుడు ప్రశ్నించడం ఏమిటని 15 సంవత్సరాలుగా అతడే చైర్మెన్ పదవిలో ఉన్నాడని, దోచుకోవడమే కాక దొంగే దొంగ దొంగ అన్న రీతిలో చైర్మెన్ తీరు ఉందని నిరసిస్తూ కార్యాలయం ముందు ఫ్ల కార్డులతో బైటాయించి నిరసన తెలిపారు. మున్సిపల్ ఆదాయాన్ని దోచుకుని అనేక అవినీతికి పాల్పడి ఇప్పుడు డ్రామాలు ఆడడం ఏమిటని ప్రశ్నించారు. అతని హయాంలో అనేక అక్రమ కట్టడాలకు పాల్పడి వారి వద్ద నుండి ముడుపులు తీసుకుని ఇప్పుడు అక్రమ కట్టడాలపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కండువా మార్చి మళ్లీ దోచుకోవాలని చూస్తున్న చైర్మెన్‌ను కాంగ్రెస్ పార్టీలో బహిష్కరించడం వల్లనే కొత్త డ్రామాలకు తెర లేపాడని ఆరోపించారు. కమీషన్ల కోసం ప్రతిసారి మున్సిపల్ చైర్మెన్ మున్సిపల్ కాంప్లెక్స్ లో టెండర్లంటూ షాప్స్ వారిని బ్లాక్‌మెయిల్ చేసి వారి నుండి డబ్బులు వసూలు చేయడం ఆనవాయితీగా మారిందని విమర్శించారు ఇలాంటి అవినీతిపరులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమని నినాదాలు చేశారు.

ఎమ్మెల్యే సూచనమేరకే సమావేశం పెట్టాం : చైర్మెన్

మున్సిపల్ సమావేశం ఈనెల 11వ తేదీన పెట్టాం. ఎమ్మెల్యే కు సమాచారం అందించాం. ఆయన సూచన మేరకు 21వ తేదీన పెట్టినాం. ఎమ్మెల్యేకు సమాచారం లేదనడం సరికాదు. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించేందుకే అధికారులను వివరాలు కోరారు. కౌన్సిలర్లు సమావేశాన్ని బైకాట్ చేసి ఫ్ల కార్డులతో నిరసన తెలపడం సరికాదు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నాం.

సీపీఐ(ఎం)లో మాజీ కౌన్సిలర్ రవీందర్ చేరడాన్ని స్వాగతిస్తున్నాం

- పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవ తెలంగాణ- క్లాక్ టవర్



మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ సీపీఐ(ఎం)లో చేరడాన్ని స్వాగతిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ల తో కలిసిఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎర్ర కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే పజ్జూరు గ్రామంలో తర్వాత నల్గొండ పట్టణంలో సీపీఐ(ఎం)లో కార్మిక నాయకుడిగా వివిధ హోదాలలో పనిచేసే కౌన్సిలర్ గా కూడా గెలిచాడని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీని వీడి ఇతర పార్టీలకు పోయినప్పటికీ జరిగిన పొరపాటున గుర్తించి పార్టీలోకి వస్తానని కోరగా చర్చించి సీపీఐ(ఎం)లో చేర్చుకోవడం జరిగిందన్నారు. మాజీ కౌన్సిలర్ అవుటర్ రవీందర్ మాట్లాడుతూ కొన్ని పొరపాటు ధోరణలతో నేను పార్టీ వీడినప్పటికీ తిరిగి మాతృ సంస్థ లో చేరడానికి నేను కోరిన వెంటనే అంగీకరించిన జిల్లా, పట్టణ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇకనుండి నా జీవితం ప్రజా ఉద్యమాల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పై జరిగే పోరాటాల్లో ఎర్రజెండా నాయకత్వంలో ముందుకు పోతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పాక లింగయ్య గుండాల నరేష్, సలివోజు సైదాచారి కోట్ల అశోక్ రెడ్డి కందుల అశోక్ బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని గుండ్రాంపల్లి పీఏసీఎస్ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ గురువారం సందర్శించి ఎరువుల లభ్యత ను తనిఖీ చేశారు. రైతులకు ఎల్లవేళలా ఎరువులను అందుబాటులో ఉంచాల్సిందిగా పీఏసీఎస్ సీఈఓను ఆదేశించారు. ఎరువుల అమ్మకాలను వెంటవెంటనే ఈపాస్ మిషన్ లో నమోదు చేయవలసిందిగా సూచించారు. వరి కొనుగోలు కేంద్రంను సందర్శించి రికార్డులను పరిశీలించారు.వరి కొనుగోలు లో ఎలాంటి జాప్యం చేయకుండా వెంట వెంటనే ధాన్యము తూకం వేసి మిల్లర్లకు పంపవలసిందిగా ఆదేశించారు. అనంతరం సుంకెనపల్లి గ్రామంలోని గంగాపురం ఉషయ్య వరి పొలం సందర్శించి వరి కోసిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను భూమిలోని కలియ దున్నాలని, ఎట్టి పరిస్థితులలో వాటిని తగలబెట్టరాదని సూచించారు . వరి కొయ్యలను కాల్చినట్లయితే భూమిలోని మేలు చేసే మిత్ర పురుగులు, వానపాములు, ఇతర సూక్ష్మజీవులు చనిపోవడం జరుగుతుందని, దీనివల్ల సమతుల్యత దెబ్బతిని భూమి సారం తగ్గిపోవడం జరుగుతుందన్నారు.

ఆయాలు లేక... అంగన్వాడీ టీచర్ల అవస్థలు

ఖాళీగా ఉన్న ఆయా పోస్టులు

అన్ని పనులు చేసుకుంటున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నకిరేకల్, కేతెపల్లి, కట్టంగూర్, శాలిగౌరారం, నార్కట్ పల్లి మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 250 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 74 అంగన్వాడీ కేంద్రాలకు ఆయా పోస్టులు ఖాళీగా ఉండగా 9 అంగన్వాడీ కేంద్రాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు రెండున్నర ఏళ్ల క్రితం ఖాళీగా ఉన్నా అంగన్వాడీ ఆయా, టీచర్ పోస్టులను భర్తీ చేశారు. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల అప్పటికే ఖాళీగా ఉన్న 30కి పైగా కేంద్రాలలో ఆయా పోస్టులను భర్తీ చేయలేదు. ఆ తర్వాత సుమారు 35కు పైగా ఆయా పోస్టులు ఖాళీగా మారాయి. కొన్ని కేంద్రాలలో మూడు నాలుగు సంవత్సరాలకు పైగా ఆయాలు లేకపోవడంతో కేంద్రాలను టీచర్లే నెట్టుకొస్తున్న పరిస్థితి ఉంది.

ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో ఆయాల విధులు సైతం టీచర్లు నిర్వహించాల్సి వస్తుంది. ఉదయం 9 గంటలకు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి కేంద్రాలను ఊడవడం, చిన్నారులను వారి ఇండ్ల నుండి తీసుకురావడం, వంట చేయడం, వారి ఆలనా పాలనా తో పాటు విద్యాబుద్ధులను నేర్పిస్తున్నారు. అంతేకాకుండా గర్భిణీలు, బాలింతలకు సైతం పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. వ్యక్తిగత అవసరాల నిమిత్తం సెలవులు కావాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని టీచర్లు వాపోతున్నారు. ఖాళీగా ఉన్న ఆయా పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

> **బుడిబుడి**
> **అడుగుల వయస్సు నుండి ఐదేళ్ల వరకు చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుతున్న అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలు లేక టీచర్లు అవస్థలు పడుతున్నారు. ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో టీచర్లే అంగన్‌వాడీ కేంద్రాలను ఊడ్చుకొని, పిల్లలను తీసుకొచ్చుకొని, వంట చేయాల్సి వస్తోంది. వారు చేసే పనితోపాటు అయాలు చేసే పనికూడాచేయాల్సి రావడంతో అధిక పనిభారం పడుతోంది.**

నకిరేకల్ మండలంలో

నకిరేకల్ మండలంలో 12 కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కుమ్మరి కుంట, చందంపల్లి, నరసింహపురం, నోముల-4, పాలెం, నకిరేకల్-1,2,11 నెంబర్ గల కేంద్రాలు, కడపర్తి-1, గోరింకలపల్లి-1, మోదిని గూడెం, నడిగూడెం ఉన్నాయి.

కట్టంగూరు మండలంలో

కట్టంగూరు మండలంలో 12 కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీ ఉన్నాయి. పరడ-1,2, మునుకుంట్ల-1,2, కలిమేర-1,2, పెరిందేవి గూడెం, ఐటిపాముల-1, కట్టంగూర్-5, ఈదులూరు-1 పామనగుండ్ల-2, మార్త వారి గూడెం ఉన్నాయి.

కేతేపల్లి మండలం లో

కేతేపల్లి మండలంలో ఏడు కేంద్రాలలో ఖాళీగా ఉన్నాయి. భీమవరం-1, కొండకింది గూడెం, చెరుకుపల్లి-1, చీకటి గూడెం-2, రాయపురం, ఉప్పలపాడు, కేతేపల్లి-4 ఉన్నాయి.

శాలిగౌరారం మండలంలో

శాలిగౌరారం మండలంలో 15 కేంద్రాలలో ఖాళీగా ఉన్నాయి. ఆకారం-1,2, వల్లాల-1, రామాంజపురం, పేర్క కొండారం-3, ఊట్కూరు-1,2, శాలిగౌరారం-1,2, తక్కెళ్ళపాడు, ఉప్పలంచ, మనిమద్దె, గురజాల-1,2, ఇటుకుల పహాడ్-2 ఉన్నాయి.

నార్కట్ పల్లి మండలంలో

ప్రాజెక్టు పరిధిలో అత్యధికంగా ఖాళీగా 28 ఆయా



పోస్టులు నార్కట్ పల్లి మండలంలోని ఉన్నాయి. వీటిలో 9 మినీ అంగన్వాడి కేంద్రాలు, 19 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి.

అంగన్వాడీ టీచర్లు ఖాళీగా ఉన్న కేంద్రాలివే..

ప్రాజెక్టు పరిధిలో 9 అంగన్వాడి కేంద్రాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో శాలిగౌరారం మండలంలోని శాలిగౌరారం-1, వల్లాల-3, నకిరేకల్ మండలంలోని చందుపట్ల-2, కట్టంగూరు మండలంలోని పామన గుండ్ల-1, బొల్లేపల్లి-2, కేతేపల్లి మండలం లోని గుడివాడ-3, నార్కట్ పల్లి మండలంలోని మాంద్ర-1, అమ్మనబోలు-2, ఎల్లారెడ్డిగూడెం-2 కేంద్రాలు ఉన్నాయి.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖ, సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో, మైనారిటీ యువతకు అనగా ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు పారసీయులకు తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించబడుతున్న గ్రూప్-2 పరీక్ష కోసం రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించుటకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె జగదీశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే చివరి తేదీ 29 వరకు ఉన్నదని తెలిపారు. మాక్ టెస్ట్ డిసెంబర్ 2,3,09,10 తేదీలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనార్టీ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం సూర్యాపేట రూమ్ నెంబర్ ఎఫ్ 5లో, లేదా ఫోన్ నెంబర్ 9247720650, 9492611057 సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి



మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామానికి చెందిన ఓగోటి దివ్య ఎమ్మెస్సీ ఆర్టికల్చర్‌లో సీటు సంపాదించింది. ఆమె విద్యాభివృద్ధికి తోడ్పాటుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు రూ.20000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థిని విద్యలో ముందుండి ఉన్నత శిఖరాలను అధి రోహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వద్దిగాళ్ళ బన్ని ,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పైసలు లేని పంచాయతీలు

- నిధులు మంజూరు చేయని ప్రభుత్వం
- అప్పుల పాలైన పంచాయతీ కార్యదర్శులు
- బదిలీతో ఖర్చు చేసిన డబ్బులపై ఆందోళన

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు. ప్రత్యే కాధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీలో పాలన నిర్వహిస్తున్నారు. అయితే అధికారుల పరిపాలనకు ముందే పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మంజూరు చేయక పోవడంతో ప్రత్యేకాధికారుల మొక్కుబడిగా సాగుతుంది. మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉండగా ఫిబ్రవరి నెల నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. పంచాయతీలకు కనీస అవసరాలు తీర్చే బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై పడింది. నిధుల కొరతతో కార్యదర్శులు రూ. లక్షల్లో అప్పు చేసి ఖర్చు పెట్టారు. ఈ మధ్యనే పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో ఖర్చు పెట్టిన డబ్బులను ఎలా రాబట్టుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.



మూడు ఖాతాలు ఖాళీ

ప్రతి గ్రామపంచాయతీ లో మూడు రకాల ఖాతాలు ఉన్నాయి. ఒకటి ఆస్తి పన్ను జమ చేసేందుకు .ఉపయోగించే ఖాతా. గ్రామాల్లో ఆస్తి పన్ను వసూలు జరుగుతున్నా ఖర్చు మాత్రం నాలుగింతలు ఉండడంతో ఈ ఖాతా ఎప్పుడు ఖాళీ గానే ఉంటుంది. రెండో ఖాతా ఎస్ఎస్ఎఫ్‌సిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు, గ్రాంట్ ను జమ చేస్తారు. రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. ఈ రెండు ఖాతాల్లో జమ అయ్యే నిధుల నుంచి ట్రెజరీ ద్వారా గ్రామపంచాయతీలు డ్రా చేసుకుంటాయి. మూడో ఖాతా 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసేందుకు ఉపయోగిస్తారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా ఈ ఖాతాల్లోకి ప్రతి రెండు నెలలకు ఒకసారి నిధులను మంజూరు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది . కానీ రెండు నెలలు నుంచి నిధులు మంజూరు కాలేదు. ప్రత్యేకాధికారుల పాలన నుంచి పంచాయతీలకు నిధుల కొరత ఉంది . గ్రామ పంచాయతీ నుంచి ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాల డబ్బుల కోసం పంచాయతీ కార్యదర్శులు వేచి చూస్తున్నారు. ఎలాంటి కార్యక్రమాలకైనా కార్యదర్శుల జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల లో చెక్కులు కూడా పాస్ కావడం లేదు. ఇలా దాదాపు మేజర్, మైనర్ గ్రామపంచాయతీలలో 2 లక్షల ఖర్చు పెడుతున్నామంటూ పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భగ్గుమంటున్న వరి విత్తనాల ధరలు

- మార్కెట్‌లో వెలసిన వందలాది విత్తన కంపెనీలు
- నాణ్యమైన విత్తనాలను గుర్తించలేకపోతున్న రైతులు

నవతెలంగాణ-మునగాల

వరి విత్తనాలు ధరలు భగ్గుమంటున్నాయి. ఈ యాసంగిలో రైతులు అత్యధికంగా సన్న రకాల వరినే సాగు చేస్తున్నారు. ప్రభుత్వం రాయితీపై రైతాంగానికి వరి విత్తనాలు అందుబాటులో ఉంచక పోవటంతో ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వ్యాపారుల వద్ద విత్తనాలను అధిక ధరలకు కొని నష్టపోతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యాపారులు 10 కిలోల సన్నరకం విత్తన బ్యాగ్‌ను 11వందలకు విక్రయిస్తున్నట్లు రైతులు తెలుపుతున్నారు. ఒక ఎకరాని ఒక బ్యాగ్ విత్తనాలు అవసరం అవుతాయి. ఈ యాసంగి మండలంలోని 11రెవిన్యూ గ్రామాల పరిధిలో సుమారు 21వేల ఎకరాల్లో వరి పంటలు సాగు చేసే అవకాశం వుంది. యిందు కోసం రైతులు 2కోట్ల 31లక్షల రూపాయల విత్తనాల కోసం ఖర్చులు చేస్తున్నారు. గత రెండు దశాబ్దాల క్రితం వరకు రైతులు తమ పొలం నుంచి వచ్చే ధాన్యం నుంచే విత్తనాలను వినియోగించుకునే వారు. కాల క్రమేణ రైతాంగం అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో సీడ్ విత్తనాలను సాగు చేసేందుకు సిద్ధపడుతున్నారు. రైతుకు విత్తన అవసరాలు మరింత అధికం కావటంతో వందలాదిగా ప్రయివేటు విత్తన కంపెనీలు వెలిశాయి. రకరకాల కంపెనీ పేర్లతో ఆకర్షనీయ మైన బ్యాగుల్లో విత్తనాలు మార్కెట్‌లో వస్తున్నాయి. యిందులో అసలేదో నకిలీ ఎదో తెలియక రైతులు తికమక పడుతున్నారు. స్థానిక డీలర్లు ఇచ్చే విత్తనాలనే తీసుకుపోయి పంటలు సాగు చేసుకుంటున్నారు. విత్తన వ్యాపారంలో ప్రయివేటు వ్యాపారస్తులే రాజ్యమేలుతున్నారు. వానాకాలం యాసంగి సీజన్లలో కోట్ల రూపాయల వ్యాపారాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ విధానాల ఫలితంగా ప్రయివేటు విత్తన సంస్థల వ్యాపారుల జోరు కొనసాగుతోంది. రాయితీపై రైతులకు విత్తనాలు అందించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ ఇండక్షన్ కార్యక్రమం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



అమెరికాలో ఇంజనీర్ల కన్నా, ఫార్మాసిస్టులకే అధిక ప్రాధాన్యత ఉందని ప్రఖ్యాత ఉపాధ్యక్షులు రాజేష్ ప్రసాద్ అన్నారు. వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ కళాశాలలో గురువారం బి ఫార్మసీ, డీ ఫార్మసీ ప్రథమ సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల డిమాండ్ తగ్గిపోయిందని, వైద్య, ఫార్మసి రంగాలలోనే విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫార్మసీ కళాశాలలో సంఘ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే రామదాసు మాట్లాడుతూ.. తెలంగాణలో 122 ఫార్మసీ కళాశాలలో వికాస్ ఫార్మసి కళాశాలలు 10 లోపు ర్యాంకులు సాధించాయన్నారు. కళాశాల కరెస్పాండెంట్ సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత 20 ఏళ్లుగా వికాస్ ఫార్మసి కళాశాల సాధించిన విజయాలు గురించి వివరించారు. బీఫార్మసీ డి ఫార్మసీ విద్యార్థుల ఉపాధి అవకాశాలు గురించి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్, పరిపాలన అధికారి వినయ్ కుమార్, డాక్టర్ సాలమ్మ, స్వరూప రాణి, నరసింహారావు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని బాలంతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజులత అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతంతో అనేక పోషకాహాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బండపల్లి అన్నపూర్ణ , బత్తుల రేణుక, నాగమణి, రఫీయా, ఆయాలు సోమలక్ష్మి ,వెంకట మల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్న బీజేపీ

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కార్మికుల, కర్షకులు, పోరాడి సాధించుకున్న చట్టాలను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని సీఐ టీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఈ నెల 29, 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల మేధావులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులతో గ్రామంలో జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో, నిరుద్యోగ సమస్యల పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రణపంగ బుచ్చిరాములు, హమాలి సంఘం కార్మికులు రణపంగ రామంజి, దుర్గయ్య, శ్రీనివాస్, వెంకయ్య, సైదులు, నాగేష్, లొడంగి మధు, రణపంగ అనిలు, మాజీ ఉపసర్పంచ్ మామిడి బిక్షం, బట్టిపల్లి ముత్తయ్య పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- బిషప్ దుర్గం ప్రభాకర్,జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

నవతెలంగాణ-సూర్యాపేట



క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్కొక్క నియోజక వర్గానికి క్రిస్మస్ పండుగ సందర్భంగా (పీస్ట్) ప్రేమ విందు కార్యక్రమాలకు రెండు లక్షల రూపాయలు ఇచ్చారని తెలిపారు.అలాగే పేద క్రైస్తవులు సంతోషంగా పండుగ జరుపు కోవాలనే ఉద్దేశంతో ఒక్కొక్క నియోజక వర్గానికి 1000 జతల వస్త్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి అధికారికంగా పాత సంప్ర దాయాన్నే కొనసాగించాలని కోరారు.

ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఆర్డీఓ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనిఇందిరా సెంటర్లో టీజేఏ జిల్లా అధ్యక్షుడు ఎస్కే సైదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను ఆర్డీఓ శ్రీనివా సులు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టీజేఏ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె సైదా మాట్లాడుతూ జర్నలిస్టుల అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ టీజేఏ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వాసుదవరావు సలహా మేరకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు ప్రజా సమస్యలపై జర్నలిస్టులు చిత్తశుద్ధితో పనిచేసే గుర్తింపు తెచ్చుకోవాలన్నారు వృత్తిలో జర్నలిస్టులు విలువలను పెంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి షేక్ నవాబ్ జానీ నందిగామ నాగేందర్ ఎండి యాసిన్ బాబా షేక్ జానీ భాష రహీం మౌలానా ఎండి ఖయ్యూమ్ పి భాస్కర్ కొత్తపల్లి మధుసూదనా చారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో శెట్టి వెంకటేశ్వర్లు ఇంట్లో గురువారం పోలీసులు సోదాలు చేసి క్వింటా పిడిఎస్ బియ్యం పట్టుకున్నారు. ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ (పౌర సరఫరాల విభాగం) ఇంటిని తనిఖీ చేయగా 1 క్వింటాల్ రెండు గోనె బస్తాలలో పిడిఎస్ బియ్యం వున్నట్లు తెలిపారు.

డిసెంబర్ 1న బ్రాహ్మణుల వనభోజనాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆయన నివాసంలో బ్రాహ్మణుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వన సమారాధన కరపత్రం విడుదల చేశారు. డిసెంబర్ ఒకటో తేదీన బ్రాహ్మణుల వనభోజనం ఉంటాయని పట్టణంలోని బ్రాహ్మణులంత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముడుంబా దామోదరచార్యులు శ్యాంసుందర్ ఉమా రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామంలో గురువారం పీఏసీఎస్, ఐకెపి కేంద్రాలను ఆర్డీఓఆర్ వేణుమాధవ్ పరిశీలించారు. రైతులు తేమశాతం లేకుండా పట్టాలని సూచించారు.అలాగే ఐకేపీ కేంద్రంలోని మిల్లును ట్యాగ్ చేయించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, సిసి ఇద్దయ్య, వివో ఏ మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

సృజనాత్మకతతోనే విజ్ఞానాభివృద్ధి

- సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులలో సృజనాత్మకతతోనే విజ్ఞానాభివృద్ధి జరుగుతుందని సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ గ్రాండ్ బ్యాంకెట్ హాల్ లో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ క్విజ్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడారు.పట్టణ ,మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గొల్లమూడి రమేష్ బాబు నిర్వహించిన సైన్స్ సంబరాలలో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున 150 మంది పాల్గొన్నారు. జ్యోతి హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్, చందన గ్రూప్ విద్యా సంస్థలు ,ఆభరణా జ్యువెలర్స్ సౌజన్యంతో విజేతలకు బహుమతులు అందించారు. అంతకుముందు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్టోరీలు అధికారి కే శ్రావణ్ కుమార్, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, డాక్టర్ విజయ మోహన్ లు హాజరై క్విజ్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చందన గ్రూప్ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ అధికారి గుండా రమేష్, ఉత్తమ ఉపాధ్యాయులు వి దయానంద్, జె వి వి తరపున నారాయణరెడ్డి, వనమాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, రాష్ట్ర సభ్యులు జాఫర్, సుధాకర్ పివిసి సీనియర్ అకౌంటెంట్ ఆమంచి అచ్యుత శర్మ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలపై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలం తొండ,తాటిపాముల గ్రామాలలో గురువారం ప్రజాపాలన కళాయాత్ర ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రదర్శన నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం ఎంపీవో భీమ్ సింగ్, మున్సిపాలిల్ బిల్ కలెక్టర్ మామిడి రాములు, సిహెచ్ పరశురాములు, పాల్వాయి వెంకన్న, తొండ కార్యదర్శి యాకుబ్ రెడ్డి, తాటిపాముల కార్యదర్శి రాజు, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల, సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డుపై ఉన్న కంకరను తొలగించాలి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా రోడ్డుపై వున్న సన్న కంకరను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు కోరారు. గురువారం కంకర వున్న ప్రాంతంలో బైక్ ప్రమాదానికి గురైన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. కంకరను తొలి గించటంలో ఎన్‌హెచ్ఎఐ తో పాటు జిఎంఆర్ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గత కొన్ని నెలల కాలంగా హాస్పిటల్ ఎదురుగా కంకర కుప్పలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డుపై వున్న కంకరను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సమగ్ర కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-నేరేడుచర్ల



సమగ్ర కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్సా. రాంబాబు అన్నారు.గురువారంఆయన తహసీల్దార్ కార్యాలయంలోని ధరణి ధ్రువ పత్రాలను పరిశీలించారు. సమగ్ర కుటుంబ సర్వే మండలంలోని ఎంత శాతం అయ్యిందనే వివరాలను తహసీల్దార్, ఎంపీడీవోలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సర్వే పూర్తయిన వారి వివరాలను ఆన్లైన్ చేయుటకు ఉపయోగించే కంప్యూటర్స్ మరియు అరేంజ్మెంట్స్ వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరగబోయే డాటా ఎంట్రీ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే రేపటిలోగా పూర్తి కావాలన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక తాశీల్దార్ సురగి సైదులు, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మౌనిక ,ఎం.పీ. ఓ. హరి సింగ్ మరియు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి



ఈనెల 29,30 డిశంబర్ 1తేదిలలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరగనున్న సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు ఇచ్చారు. గురువారం తిరుమలగిరి మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహాసభలో జిల్లా లోని ప్రజాసమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిం చుకోవడం జరుగుతుందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలి చోద్యం చూస్తున్నాయని ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయడంలో పూర్తిగా తాత్సారం చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతు భరోసా రైతు రుణమాఫీ ఆమలు చేయాలని ఐకెపి కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి సకాలంలో రైతులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరుతో సాగు భూములను లాక్కోవడం రైతులపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని హితవు చెప్పారు.రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనగడలో లేదని తెలిపారు.ఈ మహాసభలు జయప్రదానికి ప్రజలు ఇతోదికంగా సాయ సహకారాలు అందించాలని ఈ నెల 29న సూర్యాపేటలో జరుగు బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మండల కమిటీ కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య కదారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, చిత్తలూరు సోమయ్య వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ గురువారం ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, సిబ్బంది పరేడ్‌ను పరిశీలించారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ కి డీఎస్పీ రవి, సిఐ సురేందర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు ఫైల్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు.రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై నిఘా ఉంచాలన్నారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల లో జాగ్రత్తగా నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకంగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక అంశాలు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాన్నారు.ఎస్పీ వెంట డీఎస్పీ రవి, సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, డీసీఆర్‌బీ ఎస్ఐ యాకూబ్, పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్ ఎస్ఐ సురేష్, డీసీఆర్‌బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పీ సీసీ సందీప్ ఉన్నారు.

పంతంగి దశరథ రేణుక దంపతుల వివాహ వార్షికోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,అభిమానులు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పంతంగి దశరథ గౌడ్ రేణుక దంపతుల 18 వ వార్షికోత్సవం వేడుకలు గురువారం స్థానిక తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో పాటు సర్వోత్తమ్ రెడ్డి, వేనారెడ్డి, పోతు భాస్కర్ ల నాయ కత్వంలో 14వ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, నాయకులు, 14వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

దళిత వాడలో మురుగునీరు పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-చిలుకూరు

దళితవాడ దగ్గర మురుగు నీరు చేరి దళితులు అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని పోలేనిగూడెం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గత 30 సంవత్సరాల నుండి బేతవోల్ నుండి బరాకత్ గూడెం వరకు మధ్యలో ఉన్న పోలేని గూడెం ఆర్‌సిఎం చర్చి ఎదురుగా మెయిన్ రోడ్డుకు దళితవాడ మధ్యలో మురుగు కాల నిర్మించాలని దళితులు చెబుతున్నప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. నీరు ఎక్కువగా రావడంతో మెయిన్ రోడ్డు మునిగిపోయి నీరు నిల్వ ఉండడంతో గత కొన్ని రోజులుగా నీరు వాసన వస్తుండడంతో అంటువ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటివల్ల విడుదలైన రూ.15 నుండి రూ.18 లక్షల వరకు వచ్చిన నిధులను పంట కాలువల మధ్య మురుగు కాలవలు నిర్మించి ప్రధాన రహదారి వెంట మురికి కాలవ నిర్మాణం చేయకపోవడంతో దళితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీకి ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అవసరం లేని చోట నిర్మాణం చేసి ప్రజాదనాన్ని వృధా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి: ఎంఈఓ

నవతెలంగాణ-చిలుకూరు



విద్యార్థులు సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కోవాలని చిలుకూరు మండల ఎంఈఓ గురవయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పోటీలకు ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమాజంలో ఉన్న రుగ్మతలను మూఢనమ్మకాలను నిర్మూలించడంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. చెకుముకి ప్రభుత్వ సంబరాలలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రథమ స్థానంలో రాగా జెడ్పీహెచ్ఎస్ బేతవోలు సెకండ్ ర్యాంకు, ప్రైవేట్ పాఠశాల విభాగంలో గ్లోబల్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రథమ స్థానం ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలలో జిల్లా పరిషత్ చిలుకూరు పాఠశాల ప్రథమ స్థానం లభించింది. ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలు ఈనెల 28వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం బహుమతులను శ్రీ విష్ణు భారత గ్యాస్ యజమాని కొల్లు శ్రీనివాసరావు సహాయ సహకారాలతో జ్ఞాపకాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా మాజీ అధ్యక్షులు చందా శ్రీనివాసరావు చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com

రఘుపతి మృతి చేనేత రంగానికి తీరని లోటు



- నివాళులర్పించిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామనికి చెందిన చెందిన చేనేత, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పిల్లలమర్రి రఘుపతి మృతి చెందడంతో ఆయన భౌతికాయానికి గురువారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. రఘుపతి చేనేత రంగానికి అనేక సేవలు అందించారని కొనియాడారు. ఆయన మృతి చేనేత రంగానికి తీరనిలోటని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు మోహన్, నరసింహ, బక్కయ్య, రామాంజనేయులు, శంకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-భువనగిరి

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ కోరారు. గురువారం భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ ఐటిఐ కళాశాలలో సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఆకస్మికంగా హార్ట్ స్ట్రోక్(గుండె పోటు) వచ్చినప్పుడు సీపీఆర్ ప్రథమ చికిత్స ద్వారా బ్రతికించే అవకాశాలు ఉంటాయన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఎప్పుడైనా రావచ్చన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి వైద్య అవసరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అవలరించుకోవాలని వారు కోరారు. మోట కొండూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్ హమీద్ పాష, కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వైశాఖ రెడ్డి, కౌన్సిలర్ ఇరపాక నరసింహ, టౌన్ కమిటీ డైరెక్టర్స్ తాళ్లపల్లి శేఖర్, సజావుద్దీన్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి అన్ని రంగాలలో ముందుకు తీసుకొని వెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేసే ప్రతి కార్యక్రమం ప్రభుత్వం ద్వారానే ముందుకు పోతుందని అన్నారు. బ్యాంకు రుణాలు పూర్తి స్థాయిలో నూటికి నూరుశాతం అప్పు తిరిగి చెల్లిస్తూ ఆర్థికంగా మహిళలు ఎదుగుతున్నారని తెలిపారు. పొదుపు చేసుకొని పొదుపు ద్వారా లోన్ తీసుకొని వృత్తిలోకి ముందుకు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాన్ని ఆలస్యం చేయకుండా చెల్లిస్తున్నారు కాబట్టి మహిళలకు బ్యాంకులు రుణాలు ఇస్తుందని వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. సోలార్ ప్లాంట్ పెట్టుకోవచున్నని కరెంట్ కూడా మీరే ఉత్పత్తి, సప్లై చేయవచ్చునని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నారు. జిల్లాలో 5 మహిళా శక్తి క్యాంటీన్ లు వచ్చాయని అన్నారు. జిల్లాలో స్త్రీ శక్తి మహిళా భవన్ కేటాయించడం జరిగిందని దానికి కావాల్సిన భూమిని కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను అన్ని విధాలుగా ఆర్థికంగా స్వయం సమృద్ధి చేస్తుందని, ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళల సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకు అయ్యే ఖర్చు కుటుంబానికి ఒక పెట్టుబడిగా మారిందన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా ట్రైనింగ్ పొందిన మహిళా ద్వారా మహిళా శక్తి క్యాంటీన్ పెట్టడం అనందగా అన్నారు. క్యాంటీన్ ఒక మంచి వాతావరణంలో, రంగులతో అందంగా ఉందన్నారు. బ్యాంకులు ద్వారా వచ్చిన లోన్ లతో చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలకు ఏ అవసరం ఉన్న నా వంతు సహాయం అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చి స్తి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజా రెడ్డి, డిపియమ్, ఏ పియమ్ లు,మహిళా శక్తి సంఘం అధ్యక్షురాలు రేణుక, స్వయం సహాయక సంఘాలు, అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రి అలర్ట్.. అలసత్వానికి చెక్



- ఆయన ఒక్కసారి సందర్శిస్తేనే అనేకమార్పులు
- ఆయన పూర్తిస్థాయిలో దృష్టి పెడితే ఆసుపత్రిలో సమూల మార్పులు తప్పవు



నవతెలంగాణ-రామన్నపేట

ఆయనది ప్రజాస్వామ్య శాంతియుత వ్యక్తిత్వం.. చెప్పుడు మాటలకు దూరంగా ఉంటూ నిశ్చిత పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తన పని తాను చేసుకుంటూ పోయే క్షమాపణమున్న ప్రజానాయకుడు అయిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. ఇటీవల భోగారం గ్రామ మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డికి ఛాతిలో నొప్పి రావడంతో రామన్నపేట ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మండల కేంద్రంలోని పార్టీ సమావేశంలో పాల్గొనడానికి వస్తుండగా నాయకులు అందించిన సమాచారంతో హుటాహుటిన రామన్నపేట ఆసుపత్రికి తరలి వెళ్లిన ఎమ్మెల్యే రామచంద్రారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి స్థితిగతులపై తనదైన విధానంలో నజర్ పెట్టి పరిశీలన చేశారు. అగమ్యగోచరంగా కనిపించిన ఆసుపత్రి నిర్వహణను ప్రత్యక్షంగా చూసి నివ్వరపోయారు. వెంటనే ఆసుపత్రి సూపరిండెంట్‌ను పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో నిర్వహణ ఇలానే ఉంటుందా అని ప్రశ్నించారు. పారిశుధ్య లోపాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర చికిత్సను లోపట ఎలా పెడతారని పేషెంట్లకు అందుబాటులో ఉండాలని, వైద్యులు, సిబ్బంది రోగులకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నట్లే ఉండాలని ఆయన పేర్కొంటూ కొన్ని మార్పులను సూచించారు.

వైద్యులకు, సిబ్బందికి సూచనలు..

అనుకోకుండా ఆసుపత్రిని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే వీరేశం వైద్యులకు, సిబ్బందికి పలు మార్పులను సూచించడంతో వైద్యులు సిబ్బంది ఆసుపత్రిలో అనేక



మార్పులు చేశారు. అప్పటివరకు ఉన్న సూపరిండెంట్ డాక్టర్ వీరన్న తప్పుకొని మరొకరికి బాధ్యతలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎక్కడో లోపట ఉన్న అత్యవసర చికిత్స కేంద్రాన్ని కట్లు కట్టే ప్రధాన గేటు సమీపంలోనికి మార్చారు. అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. ఆయన ఒక్కసారి సందర్శించడంతో ఆసుపత్రి వర్గాలన్నీ అలర్ట్ అయ్యాయి. అలసత్వానికి ఓ రకంగా చెక్కుపెట్టినట్లే చెప్పవచ్చు. అత్యవసరంగా వచ్చే రోగుల పట్ల శ్రద్ధ కనబరుస్తూ అవసరమైన చికిత్సలు చేస్తున్నారు. బీపీ చూడడం, జ్వరాన్ని పరిశీలించడం, అవసరమైన మందులు ఇవ్వడం, రోగులకు సూచనలు చేస్తూ ఉన్నారు. వీల్ చైర్, స్ట్రెక్చర్ ఏర్పాటు చేశారు. దీంతో వైద్యులు, సిబ్బంది కొంత మేరకు అలసత్వం వీడినట్లే కనిపించింది.

ఆయన ప్రత్యేక దృష్టి పెడితే సమూల మార్పులు తప్పవు !

ఆయన ఒక్కసారి సందర్శిస్తేనే ఆసుపత్రిలో అనేక మార్పులు జరిగాయి. డయాలసిస్ కేంద్రం కూడా అందుబాటులోకి వచ్చింది. ఒక్కసారి సందర్శిస్తేనే ఇట్లుంటే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ఆసుపత్రి పై ప్రత్యేకమైన సమీక్ష నిర్వహిస్తే సమూలమైన మార్పులు తప్పవని, ఆసుపత్రిలో అందరూ వైద్యులు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యం అందుతుందనే చర్చ సాగుతోంది.



సర్వే డేటాఎంట్రీలో.. తప్పుల్లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ హనుమంత రావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లు డేటా నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్యుమరేటర్ల, డేటాఎంట్రీ ఆపరేటర్ల శిక్షణా కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రణాళికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ సమగ్ర కుటుంబ సర్వే వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. దరఖాస్తు ఫామ్‌లను జాగ్రత్తగా ట్రంక్ పెట్టెలో భద్రపరచాలన్నారు. జిల్లాలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ పరిధిలోగల 5 మండలాలకు 500 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉదయం శిక్షణ ఇవ్వడం జరిగింది. భువనగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలోగల 12 మండలాలకు 800 మంది డేటా ఆపరేటర్లకు సాయంత్రం శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే మన జిల్లా 5 స్థానం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరిస్తున్నారని సర్వే వేగవంతంగా జరుగుతుందని అన్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నమోదు చేసిన ఫారంల ద్వారా శిక్షణ లో క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి శోభారాణి, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి శామ్యూల్ పాల్గొన్నారు.

మల్లారెడ్డిని అభినందించిన మంత్రి



నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో గురువారం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈ సందర్భంగా సిరిగిరెడ్డి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సభ్యులు ఆడెపు ఆంజనేయులు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మృతుని కుటుంబాన్ని గురువారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, మండల సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్, ఎం ప్రభాకర్, ఢీ సమ్మన్న, కె బాలయ్య, ఎస్ రాంనర్సయ్య, కె కిష్టయ్య, పి.రమేష్, పి నరేష్, రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

నవతెలంగాణ-మోత్కూర్



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరుతూ వాహనాదారులకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు. అంబేద్కర్ చౌరస్తాలో హెల్మెట్ సీట్ బెల్ట్, వాడని వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎస్సై నాగరాజు, శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెం పాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పల్లె వెంకట్,పాఠశాల ప్రిన్సిపల్ సదానందం, పోలీస్ బృందం తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ అనుకూల విధానాలతో తీవ్ర నష్టం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చేయాలని రైతులు పోరాడుతున్నారని అన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ మిషన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని ఈ మిషన్ ద్వారా కాంట్రాక్టు వ్యవసాయాన్ని పాలకులు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. బడ్జెట్లో ప్రకటించిన జాతీయ సహకార విధానం కార్పొరేట్లు వ్యాపారస్తులు పంటలు కోతకు రాకముందే ముందస్తు వ్యాపార లావాదేవీలతో పంటలను స్వాధీనం చేసుకునేందుకు వీలు కల్పిస్తుందని అన్నారు. అనేక త్యాగాలతో రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడులుగా మార్చి అమలు చేయడానికి పూనుకుంటున్నారని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడు చట్టంతో సమ్మె హక్కును కాలు రాస్తుందని అన్నారు సామాజిక భద్రత కోడు వృత్తి సంబంధిత కోడు వృత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యము పని పరిస్థితులలో కోడు లతో పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి పెట్టు వేస్తున్నారని అన్నారు. అందుకే రైతాంగము కార్మిక వర్గము రైతు సమస్యలు కార్మికుల సమస్యల పైన ఐక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజ్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, నాయకులు కోట రామచంద్ర రెడ్డి, బోయ ఆనంద్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామంలో గురువారం రోడ్డు పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన చీమల కొండూరు, సికింందర్ నగర్ ,ముస్తాలపల్లి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ గ్రామ సర్పంచ్ మాజీ జిలుగు కవిత సతీష్ పవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, గ్రామ ఉపసర్పంచ్ మాజీ పల్లెర్ల నరసింహ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, మండల నాయకులు బోడ పెంటయ్య, బీస కృష్ణమూర్తి గౌడ్, నాగయ్య, మంగ కురుమయ్య శ్రీశైలం పరశురాములు నవీన్ శేఖర్ కుమ్మరి ఎల్లయ్య వెంకటయ్య శ్రీరాములు స్వామి బాలస్వామి అంజయ్య నర్సింగరావు జాంగిర్, రవి కృష్ణ సురేష్ మల్లయ్య, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్, రాజు, కర్ణాకర్, మనోజ్, మల్లేష్, ఉదయ్, బన్నీ ప్రసాద్, మహేష్ భాను, సోమశేఖర్, దీపక్, శివ, జమాల్, మహేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నారి కడప విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో శాశ్వత ఉద్యోగాల కోసం నోటిఫికేషన్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ప్రధాన కోర్టు ఉద్యోగాల ఖాళీలపై కింది విధంగా వివరాలు జిల్లా కోర్టు అధికారి తెలిపారు. స్టెనో 1 పోస్ట్‌కు డిగ్రీ అర్హతతో పాటు షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ హయ్యర్ నిమిషానికి 120 పదాల స్పీడ్ మరియు టైపురైటింగ్ ఇంగ్లీష్ హయ్యర్ నిమిషానికి 45 పదాల టైప్ స్పీడ్ అర్హత కలిగి ఉండాలి. షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ లోయర్ మరియు టైపురైటింగ్ ఇంగ్లీష్ లోయర్ అర్హత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. రికార్డు అసిస్టెంట్ 1 పోస్ట్‌కు 10 వతరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. దీని కన్నా అధిక అర్హత ఉన్నప్పటికీ అభ్యర్థులు దరఖాస్తు సమర్పించుకొనవచ్చు. దరఖాస్తుల షెడ్యూల్ ఈ విధముగా ఉన్నది. దరఖాస్తుదారులు 27 నవంబర్‌లోపు దరఖాస్తు అందించాలని కోరారు. ఓఎంఆర్ పరీక్షా తేదీ స్టెనో, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు డిసెంబర్ 7, ఓఎంఆర్ అర్హత పొందిన స్టెనోలకు స్కిల్ టెస్ట్ డిసెంబర్ 8న ఉద్యోగానికి 40 మార్కులకు గాను ఓయంఆర్ ఆధారిత పరీక్ష ద్వారా ఓసి మరియు ఈడబ్ల్యూఎస్‌లకు 40శాతం, బిసిలకు 35శాతం, ఎస్సీ, ఎస్టీలకు 30శాతం అర్హత మార్కులు పొందినవారికి స్కిల్ టెస్ట్ 40 మార్కులకు ఎగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. రికార్డు అసిస్టెంట్ ఉద్యోగానికి మొత్తం 80 మార్కులకుగాను ఓఎంఆర్ ఆధారిత పరీక్ష ద్వారా ఓసీలకు, ఈడబ్ల్యూఎస్ వారికి 40 శాతం, బీసీలకు 35 శాతం ఎస్సీ, ఎస్టీలకు 30శాతం అర్హత మార్కులుగా పొందాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఇకోర్ట్స్ వెబ్‌సైట్ https://yadadri.dcourts.gov.in లో హాల్ టికెట్స్ మరియు ఫలితాలు పొందుపరుస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎప్పటికప్పుడు వెబ్ సైట్ నుండి సదరు సమాచారం పొందవచ్చని మరియు హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.



ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణం, పోలీస్ ట్రైనింగ్ కాలేజీలకు స్థల పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో గురువారం ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణం, పోలీస్ ట్రైనింగ్ కాలేజీలను ప్రారంభించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీలు సైదాపురం గ్రామ శివారులో గల పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. దానికి సంబంధించిన విధివిధానాల గురించి చర్చించినట్టు తెలిపారు. తదుపరి భువనగిరి జోన్‌లో గల కేసులకు సంబంధించి రివ్యూ చేసినారు.



బ్యాంకు దొంగతనాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలపై గురువారం చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.మన్మథ కుమార్ గస్తీ నిర్వహించారు. ఎస్బిఐ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లలో ఉండాల్సిన సీసీటీవీ, సెక్యూరిటీ గార్డ్స్, అలారం లపై ముందస్తు జాగ్రత్తగా బ్యాంకు దొంగతనాలపై బ్యాంక్ అధికారులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

త్వరలో అందుబాటులోకి డయాలసిస్ కేంద్రం



నవతెలంగాణ రామన్నపేట

ఆరోగ్యశ్రీలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రం అతి త్వరలో అందుబాటులోనికి రానున్నది. ఈ మేరకు ఆసుపత్రిలోని ఒక వార్డును కిడ్నీ రోగులకు కేటాయిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డయాలసిస్ కోసం కిడ్నీ వ్యాధి బాధితులు భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి వ్యయప్రయాసాలకు గురికాకుండా ఉండడానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక శ్రద్ధ చూపడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రామన్నపేట మండలంతో పాటు ఇతర మండలాల్లోని పరిసర గ్రామాల కిడ్నీ బాధితులు రామన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించు కోవడానికి అవకాశం దక్కనుంది. డయాలసిస్ కేంద్రంలో అధికారులు అవసరమైన జపాన్ దేశం నుండి తెప్పించిన హైలీ ఆధునిక సాంకేతిక యంత్రాలను బిగించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశారు.


పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు. గురువారం పోచంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సభ్యత్వ క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. రూ.6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేసి విద్యార్థులను ప్రైవేటు అధ్యాపకులను ఆదుకోవాలని కోరారు , ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, మంచాల మధు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, కార్తీక్ ,దినేష్, తరుణ్, మమత, సురేఖ, మధుప్రియ పాల్గొన్నారు.

ధర్మ విఠల్ రెడ్డి చిరస్మరణీయుడు



- సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విప్లవోద్యమ అరుణతార, పీడిత ప్రజల ఆశాజ్యోతి, ధర్మ విఠల్‌రెడ్డి చిరస్మరణీయుడని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్‌లు కొనియాడారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా అమరుల స్తూపంపై, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య జెండాఎగుర వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి, జనార్ధన్‌లు మాట్లాడుతూ దోపిడీ అసమానతలకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, జీతగాళ్ల సంఘాలు ఏర్పాటుచేసి పేదల గుండెల్లో నిలిచాడని కొనియాడారు. ఈ సభకు గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శులు బేజాడి కుమార్, ఐ కే ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య చిరబోయిన రాజయ్య, జిల్లా కార్యదర్శి కల్లపు అడవయ్య పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి మామిడాల మహేష్ టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి కొలనుపాక మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య హమాలి సంఘం అధ్యక్షులు గంధ మల్ల బలరాం ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ రాచకొండ ఉదయ్ నేరేడు స్వామి మామిడాల బాల మల్లేష్ ఎర్రంబెల్లి ఐలయ్య, బర్మా బాబు ఆర్రెడీ బార్రెడ్డి ఎర్ర మల్లేష్ వంగాలనరసింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య మామిడాల రాజు కొంగరి సాయిరాం గడ్డం మల్లేష్ పాకాల నరేష్ పాల్గొన్నారు.


కాలుష్య రహిత వాహనాలతో ప్రయోజనం: ప్రభుత్వ విప్



నవతెలంగాణ-బొమ్మలరామారం

వాయు, ధ్వని కాలుష్య రహిత ఎలక్ట్రికల్ వాహనాలతో ఎంతో ప్రయోజనమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరి శంకర్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణ పరిరక్షణకు మోటార్ వాహనాల వాడకంలో విప్లవాత్మక మార్పులు అవసరమని, సమకాలిన పరిస్థితుల్లో ఎలక్ట్రికల్, బ్యాటరీ, చార్జింగ్ వాహనాలకు ప్రాముఖ్యత ఉందని అన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీఎస్ యూటీఎఫ్ ఆలేరు మండల కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య ఆధ్వర్యంలో గురువారం మండల అధ్యక్షులు ఎర్రగోళ్ల వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎండి సయ్యద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలేరు మండలంలోని కొల్లూరు, శారాజీపేట, గొలనుకొండ పాఠశాలల్లో సభ్యత్వ నమోదుకై ప్రచారం నిర్వహించారు. టి ఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని,సాధించిన విజయాలు గురించి వివరించారు. సమస్యల పరిష్కారంలో యూటిఎఫ్ ముందంజలో ఉందన్నారు. సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలో టిఎన్జీవో భవనంలో మండల మహాసభ నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు భారతమ్మ, సిద్దేశ్వర్,సెక్రటరీస్ ఎన్ దయాకర్, జె పరమేశ్వర్, జిల్లా మహాసభల ప్రతినిధులుగా టి శంకరయ్య ఎన్ని కవగా, పరిశీలకులుగా యు టిఎఫ్ సంఘం సీనియర్ నాయకులు బొమ్మకంటి బాలరాజు హాజరయ్యారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- చిట్యాల

టీఎస్‌యూటీఎఫ్ చిట్యాల మండలం మహాసభ బొప్పని యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల సందర్భంగా చిట్యాల మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఏశమల్ల నాగయ్య,ఉపాధ్యక్షులు గా రంగా రామలింగయ్య, ఎమ్ జానకి,ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్, కోశాధికారి తోట చంద్రశేఖర్,కార్యదర్శులు డి శ్రీరాములు, ఎన్ శ్రీధర్ ,బి రామ్మోహన్, పి శ్రీనివాసులు,ఆర్ రఘు వివిధ కమిటీల కన్వీనర్లు ఇతర కార్యవర్గ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ ఎన్నికకు జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్ పగిడిపాటి నరసింహ, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ ఎన్నికల పరిశీలకులు గా వ్యవహరించినారు. పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో మండలం లోని దాదాపు అన్ని పాఠశాలల నుండి యుటిఎఫ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

'లక్ష్మమ్మ మృతి బాధాకరం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్



లక్ష్మమ్మ మృతి బాధాకరమని మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని భక్తాళపురం గ్రామానికి చెందిన నెమ్మాది లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా శ్వాస సంబదిత వ్యాధితో బాధపడుతూ గురువారం మృతి చెందగా ఆమె మృతదేహంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మహర్షి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాలదాస్ శ్రీరాములు, గ్రామస్థులు జుట్టుకొండ గణేష్, నెమ్మది అడివయ్యా, నెమ్మది పిరయ్య, కంపసాటి ఉపేందర్, నెమ్మాది కనకయ్య, స్వరూప, విజయ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

2న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి



● రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -చిట్యాల

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 2వ తేదీన మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి కోరారు.చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో గురువారం జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నల్లగొండ జిల్లా సీపీఐ(ఎం) 21 వ మహాసభలు మిర్యాలగూడ పట్టణంలో 3,4 వ తేదీలలో జరుగుతున్నట్లు తెలిపారు.నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించక పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, మండల పార్టీ సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి, మండల నాయకులు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమారస్వామి, పంది నరేష్, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య,లడే రాములు, కందగట్ల గణేష్, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : డిసెంబర్ 2, 3, 4 తేదీలలో జిల్లాలోని మిర్యాలగూడలో జరగనున్నటువంటి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలనిఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ మండల మూడో మహాసభలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ రెండవ తేదీన బహిరంగ సభకు ఎర్ర చొక్కాలతో, చీరాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని అనంతరం ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ మతోన్మాద విధానాన్ని ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తుందని అన్నారు. ఈ మహాసభలకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, రైతులు, కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు, మండల కార్యదర్శి రమావత్ లక్ష్మణ్ నాయక్, సుజాత, శ్రీనివాసులు, సత్యనారాయణ, చారి, వెంకటయ్య యాదగిరి, బాలునాయక్ , సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం

● జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడటౌన్



విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు పోటీలకు ఎంఈఓ సలీం షరీఫ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలలో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, తొగరాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినారు. అనంతగిరి మండలంలో మొదటి స్థానంలో గొండ్రియాల ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ స్థానంలో వాయిల సింగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగంలో కోదాడ మండలం జయ స్కూల్ మొదటి స్థానం తేజ విద్యాలయ విద్యార్థులు రెండవ స్థానం పొందారు. రెసిడెన్షియల్ గురుకులాల విభాగంలో జ్యోతిబాపూలే గురుకుల అనంతగిరి విద్యార్థులు ప్రథమ స్థానం, మైనారిటీ గురుకుల విద్యార్థులు ద్వితీయ స్థానం పొందినారు. ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో కోదాడ మండలం నుండి జెడ్పిహెచ్ఎస్ బాలాజీ నగర్ మొదటి స్థానం, కాపుగల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం పొందినారు. అనంతగిరి మండలంలో పాలారం ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, అనంతగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానం పొందినారు. ఈ కార్యక్రమంలో నవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డిఎస్ స్వామి, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, జానకిరామ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు ఎస్ కె కాజా మియా, ముక్తార్, వీర బ్రహ్మచారి, పాండురంగ చారి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నిమ్మ పిచ్చమ్మ మృతి తీరని లోటు

● వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు, నిమ్మ పిచ్చమ్మ మరణం వ్యవసాయ కార్మిక ఉద్యమానికి తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం స్థానిక విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన నిమ్మ పిచ్చమ్మ సంతాప సభలో ఆయన మాట్లాడారు. పట్టణంలో నిర్వహించిన అనేక కూలి, భూమి పోరాటంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మోతే మండలం నామవరం గ్రామానికి చెందిన నిమ్మ పిచ్చమ్మ 20 సంవత్సరాలుగా సూర్యాపేటలో నివాసం ఉంటూ పట్టణంలో వ్యవసాయ కార్మికులు, మహిళలు, దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలలో ఆమె పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆమె మరణం పట్టణ పేదలకు వ్యవసాయ కార్మిక వర్గానికి తీరని లోటని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నిమ్మ బిక్షం, నరేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు భయ్యా గంగరాజు, తండు నాగయ్య, బైరి రవి, కోల రవి, కారింగుల వెంకన్న, కోల కృష్ణ, కుంట్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొని నిమ్మ పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



● జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ- క్లాక్ టవర్

విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ టెంపర్ ని డెవలప్మెంట్ చేయడం కోసం జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తుంది నేడు నల్గొండ మండల్ లెవెల్ ఎగ్జామ్ కి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి గారు హాజరయ్యారు వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం విద్యార్థులని చైతన్యవంతులను చేయడం కోసం సైన్స్ టెంపర్ ని డెవలప్మెంట్ చేయాలన్న ఆకాంక్షతో జన విజ్ఞాన వేదిక మరియు సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి ఎగ్జామ్ పూర్తి చేసుకుని నేడు మండల స్థాయి ఎగ్జామ్ ఉత్సాహపురిత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని ఇక్కడ ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయికి జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తారని వారన్నారు ఇప్పటికే నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 40,000 మంది విద్యార్థులు పాఠశాల స్థాయిలో ఎగ్జామ్ రాశారని వారు అన్నారు , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సైన్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని వారన్నారు నిత్యం విద్యార్థులు మూఢనమ్మకాలకు బారిన పడొద్దని మన చుట్టూ ఉన్న ప్రతిదీ సైన్స్యాన్ని విద్యార్థుల దాగివున్న సైన్స్ టెంపర్ ని డెవలప్మెంట్ చేయడం కోసం నిర్వహించే ఎగ్జామ్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు వారన్నారు స్థానిక గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం సైన్స్ అవగాహన పెంచుకోవాలని ఈనాటి విద్యార్థులే రేపటి భావి పౌరులని ఈ సమాజాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడం విద్యార్థుల బాధ్యతని మన చుట్టూ జరుగుతున్న మూఢనమ్మకాలను వీడి వాటిలో సైన్స్ పరిజ్ఞానాన్ని ఆలోచించాలని జన విజ్ఞాన వేదిక సైన్స్ టెంపర్ డెవలప్మెంట్ కోసం చేస్తున్న కార్యక్రమాలకు విజయవంతానికి విద్యార్థులు యువకులు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో కే రాఫెల్,, సైదులు గౌతమి, రవీందర్ ,ధనుంజయ్, రవీందర్, సునీల్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అంజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకీడు



మండలంలోని గుడుగుంట్లపాలెం మాజీ సర్పంచ్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి కుటుంబాన్ని, హుజుర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం పరామర్శించారు. అంజిరెడ్డి తల్లి కామేశ్వరమ్మ ఇటీవల మృతి చెందటంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి, జగతయ్య, నరి నాయక్, హిందూజా, నాగరాజు, మండల బిఆర్ఎస్ నాయకులు పసుపులేటి సైదులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు విడుదల చేయాలని వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మునిసిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా వేతన బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని సకాలంలో మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు అనంతరం టియెన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రోష పతి మాట్లాడుతూ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా బట్టలు ఇవ్వటం లేదని పిఎఫ్ బకాయిలు ఇవ్వాలన్నారు దసరా దీపావళి పండుగలకు కార్మికులు అప్పులు చేసుకొని పండుగలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు అర్హులైన కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేరీగా దుర్గారావు చంద్రకళ కుమారి గోపి కాసిం కస్తాల సైదులు రాంబాబు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్బీఐ ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉచిత ఉపాధి శిక్షణ

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఎస్బీఐ-ఆర్ఎస్ ఈటిఐ) ద్వారా నల్గొండ, సూర్యాపేట, యదాద్రిభువనగిరి జిల్లాల గ్రామీణ నిరుద్యోగ యువకులకు ఏసీ, ఫ్రిజ్, సర్వీసింగ్ లో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ రఘుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 19 నుండి 45 సంవత్సరముల మధ్య వయసు ఉండి 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించినవారు శిక్షణ పొందవచ్చని ఈ నెల 25 వరకు నల్లగొండలోని ఆర్సెటి రాంనగర్, నల్గొండ యందు వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 9701009265 సంప్రదించాలని పేర్కొన్నారు.

భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- చిట్యాల

పట్టణానికి చెందిన సంగిశెట్టి భాస్కర్ ఇటీవల హయత్ నగర్ లో రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు. ఆయన మిత్రులు 1991-92 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు గురువారం ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు 64,500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రాజు ,తోకల జంగారెడ్డి, ఎన్ విజయ సారథి ,జాల వెంకటేష్ ,ముజీబ్, టీ వెంకట్ రెడ్డి ,గంటెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో దళితులకు ప్రాధాన్యం కల్పించాలి

● కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్

నవ తెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కొసం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలలో దళితులకు అవకాశం కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద కేవీపీఎస్ మండలకమిటీ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని,దళితవాడల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలన్నారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మండల రాజశేఖర్,కొలుకులపల్లి వెంకటయ్య ,అంతటి శీనయ్య,మారుపాక కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అలగడపలో పశువులకు ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆలగడప గ్రామంలో గురువారం గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ దుర్గారమాదేవి మాట్లాడుతూ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాదులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. అదేవిధంగా 40 దూడలకు నట్టల నివారణ మందులను తాగించామన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సీహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, జేవీవో జానిపాషా, వెంకటేశ్వర్లు,వీఏ శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు హరికృష్ణ, ప్రభాకర్, ధదైద శ్రీను, అశోక్, సందీప్, నాగరాజు, పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ప్రపంచ మత్స్యసంపద దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామశాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుడ్డు చంద్రం, పిట్టల లక్ష్మయ్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్, దుడ్డు నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్, దుడ్డు ఆంజనేయులు, చెవ్వ రాజు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఆర్టీసీ డిపోలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చొరవ చూపి పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, స్టాఫ్అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు.గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. తాటికల్ రూట్లో డీలక్స్ సర్వీసులను ఓటి సర్వీసులుగా(టిమ్ సర్వీస్) నడపడం వల్ల డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాటిని స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా నడపాలని డిమాండ్ చేశారు. అన్ని సర్వీసులకు ప్రతి ట్రిప్పులో రెస్టు టైం ఎక్కువగా ఇవ్వడం వల్ల ప్రతిరోజు 14 గంటల పాటు ఓటి డ్యూటీలు చేయడం ఇబ్బందిగా ఉందని అన్ని సర్వీసులకు లంచ్ టైం మాత్రమే ఇచ్చి రెస్ట్ టైం ని తగ్గించాలని యాజమాన్యాన్ని కోరారు. మహాలక్ష్మి పథకం వల్ల ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగినా కూడా డ్రైవర్లను కే ఎం పి యల్ పేరా ఒత్తిడి చేయడం, ఛార్జ్ షీట్ లు, డెబిట్లు, వార్షిక ఇంక్రిమెంట్లలో కోత విధించడం సరికాదన్నారు. డిపోలో మినరల్ వాటర్ ప్లాంట్ చెడిపోవటం వల్ల తాగునీటి సమస్యకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టి కార్మికులకు మంచినీటి సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఉప్పు. లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలో గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆకుతోటబావి గ్రామానికి చెందిన నలుగురికి అందజేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి, ఏటిబి తండ గ్రామ ఉపాధ్యక్షులు పాండు నాయక్, మురళి నాయక్, సురేష్ నాయక్, కృష్ణా నాయక్, శ్రీను నాయక్‌లు పాల్గొన్నారు.

అలాగే.. భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన ఐదుగురికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను (జమాల్) షాదీ ముబారక్ చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి నర్సిరెడ్డి, మోర లింగారెడ్డి, బిచ్చాల మైసయ్య లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

25న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామని, ఈ నెల 25న కలెక్టరేట్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహిస్తామని ఎన్‌పిఆర్‌డి జిల్లా కోశాధికారి కొత్త లలిత తెలిపారు. గురువారం భువనగిరి మండలం పెంచికల పహడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఇచ్చిన హామీలు అమలుచేయలేదన్నారు. కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 25 న కలెక్టర్ కార్యాలయల ముట్టడి, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంకుస్కాలపాడు గ్రామ నాయకులు చిలువేరు బిక్షపతి, ఎస్ బిక్షపతి, జి ధనమ్మ, దాదర్ పాల్గొన్నారు.

'మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతా'

నవతెలంగాణ-చౌటుప్పల్

మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడ్తానని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు తెలిపారు. గురువారం ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని ఆ సంఘం భవనం ముందు ఆయన జెండావిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వెనుకబడిన ముదిరాజ్ జాతిని ముందుకు నడిపించడం కోసం యువతరాన్ని అభ్యుదయ మార్గంలోకి తీసుకురావడం కోసం నిరంతరం పాటుపడ్తానన్నారు. విద్య, ఉద్యోగం, మనకు రావాల్సిన న్యాయపరమైన హక్కుల కోసం, రాజ్యాధికార రిజర్వేషన్ల కోసం ముదిరాజ్‌లను బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు పాశం కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి పాశం రఘుపతి, నాయకులు శ్రీనివాస్, లింగస్వామి, యుగంధర్, జంగయ్య, రాజు, అంజయ్య, వెంకటేశం, శంకర్, రాజేశ్ పాల్గొన్నారు.

కొల్లూరులో ఇంటింటి సమగ్ర సర్వే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గురువారం ఏన్యూమరేటర్లు ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారు. సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ఇంటింటా కుటుంబ సర్వేలో సమగ్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలుగో వార్డు శాలివాహన కాలిని లో కట్కూరి రాజు శ్రీలతఇంటిదగ్గర నాలుగో వార్డులోని నాలుగో వార్డ్ లోని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కొల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు , పంచాయతీ కారోబార్ జి రమేష్, ఇంటింటా సమగ్ర సర్వే విచారణ చేపట్టి సర్వే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్లు



నవతెలంగాణ-క్లాక్ టవర్

నికరంగా కార్మికుల పక్షాన పోరాడుతున్న సీఐటీయూ లో మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్లు చేరడం అభినందనీయమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఉమ్మడి జిల్లాలో మిషన్ భగీరథ మంచినీటి శుద్ధి కేంద్రాల్లో ఉన్న సబ్‌స్టేషన్ ఆపరేటర్లు 15 మందికితుమ్మల వీరారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తో కలిసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నీటి శుద్ధి కోసం మోటర్లు నడవడానికి అవసరమైన 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్లు ఆపరేటింగ్ చేసే కార్మికులకు సరైన సమయంలో వేతనాలు రాక పిఎఫ్ ,ఈఎస్ఐ సక్రమంగా చెల్లించగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల పక్షాన వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పనిచేస్తుందని వారికి హామీ ఇచ్చారు. సీఐటీయూలో చేరిన వారిలో ఉమ్మడి జిల్లాలోని అవంతిపురం, చిట్యాల, సూర్యాపేట, రంగారెడ్డిగూడెం, బట్లపల్లి తదితర 33 బై 11 కెవి సబ్ స్టేషన్ ఆపరేటర్లు హాథిరాం నాయక్ ,కే రంగ సురేష్ ,హెచ్ బిక్షం, సురేష్ ,రాములు, శంకర్ ,తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కొందార కృష్ణమాచారి అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్ లో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడైన బైరు లక్ష్మయ్య అధ్యక్షతన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పార్టీ బీసీ నేత బడుగు దానయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్ల రాజు, కల్లూరి నవీన్, ఇట్ట మోని లక్ష్మయ్య, తీగల కిషన్, కొక్కుల మహేష్ పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.14 లక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం ఉండి లెక్కింపు గురువారం పర్యవేక్షణ అధికారి ఎస్.మోహన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.దేవస్థాన హుండీలను విప్పి లెక్కించగా 4 నెలల 20 రోజులకు గాను 14,96,475 రూపాయల ఆదాయం రావడం జరిగిందనీ మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు కే. ఏడుకొండలు రికార్డ్ అసిస్టెంట్ సత్తిరెడ్డి అర్చకులు శివప్రసాద్ శర్మ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

డేటా ఎంట్రీలో జాగ్రత్తలు తీసుకోవాలి: ఆర్డీఓ

నవతెలంగాణ-మునగాల



కుల గణన కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రాసెస్‌లో ఏలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ తెలిపారు. గురువారం తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహరించే డాటా ఎంట్రీ ప్రాసెస్‌ను పరిశీలించారు. డివిజనల్ ఎనిమ రేటర్లకు, డేటాఎంట్రీ ఆపరేటర్లకు జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిటి సత్యనారాయణ, ఆర్ఐ నారపరాజు రామారావు పాల్గొన్నారు

గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని దూది వెంకటాపురం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.విజయలక్ష్మి గురువారం పాఠశాల గ్రంథాలయం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్, ఎలేందర్ రెడ్డి, కనకయ్య, మధు,విజయ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

కులగణన సర్వేలో.. శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ -చిట్యాల



తెలంగాణ శాసన మండలిచైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం కుల గణన సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. కులగణన సర్వే కోసం వచ్చిన అధికారులకు తన వివరాలను వెల్లడించి ,పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. తమ వివరాలు అన్ని వెల్లడించి సర్వేలో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ చైర్మెన్ గుత్తా జితేందర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు .

ముత్తయ్యకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలం కేంద్రానికి చెందిన పంచాయతీ కార్మికుడు కూరాకుల ముత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ గురువారం నల్గొండలో ముత్తయ్య చికిత్స పొందుతున్న హాస్పిటల్ వద్దకు వెళ్లి అతన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి తాను ఇచ్చిన అమ్మౌంట్ కంటే ఎక్కువగా పెట్టుకొని డిచార్జి చేయించి తన సొంత కారులో ఎక్కించుకుని తిరిగి స్వగ్రామనికి తీసుకొచ్చారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు కాదు



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు కాదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.గురువారం మహిళా శిశు వికలాంగుల , వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ ఎల్ వై ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఐఏఎస్ జీవితం వికలాంగులకు ఆదర్శమని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు గురు శుక్ర వారాల్లో జూనియర్ , సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ , సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి, ఐ సి పి ఎస్ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై కలెక్టర్ జూమ్ మీటింగ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకము పంపిణీ విషయములో గురువారం జిల్లాలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, స్పెషల్ అధికారులు, కేజీబీవీ ప్రధానాచార్యులు, ఆదర్శ పాఠశాలలు ఉపాధ్యాయులకు కలెక్టర్ హనుమంతరావు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తగు సూచనలు చేశారు. పాఠశాల యందు పరిశుభ్రమైన వాతావరణములో తాజా కూరగాయలు నాణ్యమైన ఇతర వంట దినుసులు ఉపయోగించి తగురీతిలో శుభ్రపరచబడిన వంట పాత్రలలో వండిన భోజనమును ముందుగా ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఇంచార్జీ రుచి చూసిన తదుపరి మాత్రమే విద్యార్థులకు అందజేయాలని సూచించారు. అనంతరం డీఈఓ. సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచన ప్రకారం మండల విద్యాధికారులు వారి వారి పరిధిలో పాఠశాలలు సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు అంద చేయబడుచున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించాలని ఆదేశించారు. పై విషయములో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జిల్లా కలెక్టరు ఇతర శాఖలకు చెందిన అధికారులను పరిశీలకులుగా నియమించాలని కోరారు. భోజనము విషయములో అత్యంత శ్రద్ధ వహించి, విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని, లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై టెలికాన్ఫరెన్స్

జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సాయంత్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అమ్మ ఆదర్శ పాఠశాలల ఈఈ, డిఈ, ఏఈలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ప్రగతి ఉన్న మండలాల ఏఈఈ, డిఈఈ లను మందలించారు. పని ప్రగతిలో, విధుల పట్ల అలసత్వం వహించిన రాజపేట ఏఈ టి శ్రీనివాస్ కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అమ్మా ఆదర్శ పాఠశాల పనులు మహిళా సంఘం సభ్యుల ద్వారా నిర్వహిస్తున్నందున వారికి తగు రీతిగా సూచనలు, సలహాలు ఇచ్చి వారితో పని పూర్తీ చేయించి 28 నవంబర్ 2024 వరకు 100 శాతము యం బి లు సమర్పించాలని ఆదేశించారు. ఈ ఈ విషయంలో నిర్లక్ష్యం అయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రివ్యూ సమావేశము నాడు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి పాల్గొన్నారు.



ఎస్ఐను సన్మానించిన హన్యానాయక్

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేష్‌కుమార్‌ను ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యానాయక్ గురువారం ఆశ్రమ చిన్నారులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్నారుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ-భువనగిరి

డిసెంబర్ 14న జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు కార్యదర్శి వి.మాధవిలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు బకాయిల చెల్లింపులు, ట్రాఫిక్ కేసులు, టెలిఫోన్, బ్యాంక్ లకు సంబంధించి ప్రి లిటిగేషన్ కేసులును పరిష్కరింపబడుతాయని తెలిపారు. ఇట్టి అవకాశన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



బాధితులకు సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ

నవతెలంగాణ -పెద్దవూర

సెల్ ఫోన్ పోగొట్టుకుంటే ఇక నుంచి బాధపడాల్సిన అవసరం లేదని ఎస్ఐ వీర బాబు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత ఎనిమిదినెలల క్రితం మండలంలోని కోమటి కుంట తండాకు చెందిన రమావత్ శోభన్ బాబు తన గ్రామ శివారులో పొగిట్టుకున్నారు.అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ ద్వారా వెతికి వివో ఫోన్ ను ట్రే చేసి బాధితునికి గురువారం అప్పగించారు.ఈసందర్భంగా ఎస్ఐ వీరబాబు మాట్లాడుతు ఇటీవల పోలీస్ శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎవరివైనా ఫోన్స్ పోయినట్లు అయితే కొనుగోలు చేసిన ఆధారాలతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే పైసా ఖర్చు లేకుండా మీ ఫోన్స్ ను ట్రాకింగ్ చేసి అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

- రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



డిసెంబర్ 2.3.4.తేదీలలో మిర్యాలగూడ లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు గురువారం. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చెరుకు పెద్దులు అధ్యక్షతన ఆ పార్టీ మండల కమిటీ సమావేశం.నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 21వ జిల్లా మహాసభలు సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 26న అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదని అన్నారు. రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు వేగవంతం చేసి పత్తి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు,మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి,కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కల్లూరి కంఠం, నన్నేసాబ్, కట్ట రామచంద్రం, సోమనబోయిన సైదులు,బొల్లెదు సైదులు, ముప్పిడి సత్యం పాల్గొన్నారు

సైన్స్ పట్ల పాఠశాల స్థాయి నుండే అవగాహన పెంచుకోవాలి

నవ తెలంగాణ- దామరచర్ల



ప్రపంచీకరణలో భాగంగా విజ్ఞాన పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించుటకు సైన్స్ పట్ల శాస్త్రీయ అవగాహన పెంపొందించుటకు పాఠశాల స్థాయి నుండి ఉపాధ్యాయులు ఆసక్తి రేకెత్తించాలని మండల విద్యాధికారి ఏం బాలాజీ నాయక్, సబ్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామచర్ల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన పాఠశాలల విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేసిన అనంతరం వారు మాట్లాడారు. మూఢనమ్మకాలను పార ద్రోలుటకు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుటకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా విద్యార్థులకు తరగతి గదిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కేతావత్ సైదా నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మందుల అశోక్ కుమార్, డి వెంకటేశ్వర్లు ఎల్ నాగరాజు,జాష్వ, కాశి యాదవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరహరి, నాగరాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: పాఠశాల స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్లో ఏర్పాటుచేసిన చెకుముకి పరీక్ష పేపర్ బండిల్లు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూదేశ అభివృద్ధి లో శాస్త్ర సాంకేతిక రంగానిది కీలక పాత్ర అన్నారు. సామాన్య ప్రజానీకం లో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు,ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సంస్థ సేవలు అభినందనీయం అన్నారు. ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు మైనం కృష్ణయ్య ప్రభాకర్, మంత్రి ప్రగఢ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మండల స్థాయిలో పరీక్షను నిర్వహించారు. ప్రథమ స్థానం పొందిన పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య సౌజన్యం తో మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమం లో బ్రహ్మం,రామకృష్ణ, కల్పన, హేమ, ఎంఆర్సి సిబ్బంది లక్ష్మి పార్వతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయపోరాటం గెలిచింది..

సీపీపీపై హై కోర్టు ఉత్తరువు

నవతెలంగాణ - మిర్యాలగూడ టౌన్

ఇటీవల సీపీపీ నిలుపుదల గురించి చాలా మంది పెన్షనర్లు కోర్టులో కేసులు కేసులు వేశారు. రెండు నెలలుగా ఈ విషయమై ఎవరైతే కోర్టుకు వెళ్లారో వారికి మాత్రమే సీపీపీని నిలుపుదల చేశారు. సీపీపీపై ఈనెల 11వ తేదీన కోర్టు తమ అభిప్రాయంచెప్పకుండా...... గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఈనెల 25వ తేదీకి పొడిగించింది. దీంతో చాలామంది పెన్షనర్లు కోర్టులకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం న్యాయస్థానం గమనించి, ఈనెల 20వ తేదీన ఒక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం కోర్టుకు వెళ్లిన వారైనా, వెళ్లకుండా ఉన్నవారైనా అందరికీ ఎవరికైతే 11 సంవత్సరాల మూడు నెలలు అనగా 135 నెలలు సీపీపీని రికవరీ చేశారో వారందరికి ఇకముందు సీపీపిని రికవరీ చేయకుండా, సాధారణ ఉత్తర్వులు ఇచ్చిందని ఈ కేసును వాదిస్తున్న శ్రీ ఎల్. దయాకర్ రెడ్డి అడ్వకేట్ తెలిపారు. ఈ ఉత్తర్వుల వల్ల ఇకముందు ఎవరూ కోర్టుకు వెళ్లవలసిన అవసరముండదు. ఇది పెన్షనర్లు అందరికీ ఎంతో మంచి శుభవార్త. కోర్టు ఉత్తర్వుల కాపీ రావలసి ఉన్నది.

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

ననవతెలంగాణ-కట్టంగూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగలన సర్వే వివరాలను ఎలాంటి తప్పులకు తావు లేకుండా కంప్యూటర్లలో నమోదు చేయాలని ఆర్డీవో అశోక్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తహసిల్దార్ జి.ప్రసాద్ ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంఈఓ అంబటి అంజయ్య, ఇన్చార్జి ఎంపీఓ చింతమల్ల చలపతి ట్రైనర్ గోపి తదితరులున్నారు

సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

- జిల్లాకార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



సీపీఐ(ఎం) మండల 8వ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు.మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 24న మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరగబోయే ఎనిమిదవ మండల మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సీనియర్ నాయకులు నంద్యాలకృపాకర్ రెడ్డి, రైల్వే హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేనేందర్ రెడ్డి, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమరయ్య లక్కపాక రాజు, ఏళ్ళ.అశోక్ రెడ్డి, గోలి ఎల్లయ్య చెరుకు సత్తయ్య, చెరుకు రమేష్ ,సుంకరి సత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

కులగణన సర్వే డేటా ఎంట్రీని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆర్డీఓ వేణుమాధవ్ ఆకస్మికంగాసందర్శించారు. ఆయన కులగణన డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ఐలు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సదర్ కార్యక్రమంలో ... ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


నవతెలంగాణ-రాజపేట

మండలంలోని సింగారం గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం బుధవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, లడ్డు యాదవ్‌లు పాల్గొన్నారు. సింగారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఐలయ్య హామీ ఇచ్చారు. ముఖ్యంగా రెడ్డి చెరువుకు తక్కువ కాలంలోనే నీళ్లు తీసుకు వస్తానన్నారు. సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు గుర్రాల రాములు యాదవ్, గుర్రాల తిరుమలేష్ యాదవ్, పేరమైన సోములు యాదవ్, యూత్ లీడర్స్ గుర్రాల నరేష్ యాదవ్, మేడమైన శంకర్ యాదవ్, బొల్లు ఐలయ్య యాదవ్, కుల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

హలో కామ్రేడ్ .. చలో మిర్యాలగూడ

నవతెలంగాణ-మునుగోడు

డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహించే సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని గురువారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వరుకుప్పల ముత్యాలు , గ్రామ కార్యదర్శి పగిళ్ల మధు మాట్లాడుతూ ఓట్లు వచ్చినప్పుడు ప్రలోభ పెట్టి ప్రజలను మోసం చేసే పార్టీలను గ్రామాల నుంచి తరిమి , ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే ప్రజల పక్షాన నిలిచి పోరాడే ఎర్రజెండా పార్టీ పక్షాన ప్రజలు ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారమైతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో పగిళ్ల యాదయ్య , కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేయాలని నిరసన

నవతెలంగాణ- క్లాక్‌టవర్

ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని ,సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలి, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలునిర్వహించాలి,బస్సుల సంఖ్యను పెంచాలని, పీఎఫ్ ఎస్‌బి ట్రస్ట్‌లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, సిఐటియు అనుబంధ వివిధ కార్మిక సంఘాల నాయకులు యాదగిరి రెడ్డి, బెజవాడ నరసింహ, కృష్ణయ్య, చంద్రం ,రమేష్, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో జరుగుతున్న రిజర్వేషన్ దోపిడీని ప్రతిఘటించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవనంలో బీసీ హక్కుల సాధన సమితి పై విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ,ఎస్టీ విద్యార్థుల అవకాశాలు ఈడబ్ల్యూఎస్ కోటా కొల్లగొడుతుందని జనాభా ప్రాతిపదికన అందాల్సిన రిజర్వేషన్లు నాలుగు శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, బీసీ, ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారు ఎక్కువ ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. పాలకులు బీసీ ,ఎస్సీ, ఎస్టీ వర్గాలను మోసం చేస్తూ వారి రిజర్వేషన్లను అగ్రవర్ణాల వారికే కట్టబెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.మెరిట్ మార్కులు సాధించిన బీసీ, ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి పోస్టులు పొందే జీవో 55ను రద్దుచేసి, మెరిట్ మార్కులు పొందినా కూడా కేవలం రిజర్వేషన్ కేటగిరి పోస్టులలో మాత్రమే భర్తీ చేసి జీవో 29 ని అమలులోకి తేవడం మెజారిటీ అభ్యర్థులకు అన్యాయం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు. మేధావులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఇప్పటికైనా రిజర్వేషన్ల దోపిడీ కి అడ్డుకట్ట వేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరు మృతి

మరొకరికి గాయాలు

నవతెలంగాణ-మర్రిగూడ

బైక్ అదుపుతప్పి ఒకరు మృతి చెంది,మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాడుగుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గ్యార నరసింహ,ఏర్పుల శివ బుధవారం రాత్రి హైదరాబాద్ నుండి బయలుదేరి మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి బైక్ పై వస్తున్నారు.బైక్ డ్రైవర్ ఏర్పుల శివ అతివేగంగా,అజాగ్రత్తగా తన బైకును నడుపుతూ వస్తుండగా తిరుగండ్లపల్లి గ్రామ సమీపంలోని ఇప్ప బండ మూలమలుపు వద్దకు రాగానే బైకు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లో పడిపోయారు.ఈ సంఘటనలో బైక్ వెనకాల కూర్చున్న గ్యార నరసింహ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్ నడిపిన ఏర్పుల శివకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.గురువారం మృతుడు గ్యార నరసింహ తండ్రి గ్యార అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు.

నవతెలంగాణ

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే: రవీంద్ర కుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉమ్మడి మండలంలోని కోదండపురం గ్రామంలో గురువారం జరిగిన వివాహ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యెల్గూరి వల్లపు రెడ్డి, నాయకులు మధా సుధాకర్ గౌడ్,బోడ్డుపల్లి మహేందర్,రాయినబోయిన శ్రీను, ఏలేటి నరసింహ,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

టీఎస్ యూటీఎఫ్ ఉమ్మడి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం అక్కంపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన మండల మహాసభలో పీ ఏ పల్లి మండల శాఖ అధ్యక్షుడిగా పి.జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎం సురేష్, గుడిపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా సిహెచ్.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.జైపాల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఎన్. రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యూటీఎఫ్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని, ఈ నెల 24వ తేదీన నార్కట్ పల్లిలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి,ఎ. చిన్న వెంకన్న,ఎంఈవోలు ఏ వెంకటయ్య , ఎస్. శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్ ఫరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాంపల్లి మండల మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య, పెరుమాండ్ల ప్రభుదాస్, మహేశ్వరం కృష్ణయ్య, మహేశ్వరం సతీష్, కోరే యాదయ్య, గిరి స్వామి, ఈద శేఖర్, కోరే సాయిరాం, బేగరి గిరి, కోరే శ్రీనివాస్, కోరే కిషన్, కోరే అశోక్, పెరుమాండ్ల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

బాలల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రేస్ చిల్డ్రన్ హోమ్ బాలురులకు బాలల హక్కులపై వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రావీణ్యంతో రాసినవారికి పాల్గొన్న బాలురకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత గురువారం హోమ్ ను సందర్శించి బహుమతులను అందచేసారు.

నేడు గూడూరులో అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కార్తీకమాసం సందర్భంగా మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో నేడు శివునికి రుద్రాభిషేకం, అయ్యప్ప మహా పడిపూజ, అయ్యప్ప నవాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కన్నెగుండ్ల కరుణాకర్ ఉమామహేశ్వరి గురువారం తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి మాలధరాణ స్వాములతోపాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మహిళా బ్యాడ్మింటన్ ఎంజీయూ జట్టు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం, బెలగాం కర్ణాటక, వేదికగా జరుగునున్న అంతర విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలకు మహిళా జట్టు ను.గురువారం ఎంపిక చేశారు. ఎంజీయూ కు ప్రాతినిధ్యం వహించే జట్టుకు మౌనిక, మానస, కళ్యాణి, హరిప్రియ, వనిత, చైతన్య, సుస్మిత లను ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా హరీష్ కుమార్. తెలిపారు. ఈ ఎంపికల్లో ఎంజియూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డా రామావత్ మురళి, కోచ్ లు ప్రకాష్ నారాయనణ్, సురేష్, అలీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని కొత్త కాలనీలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మేకల వెంకటేష్ కుటుంబానికి గురువారం గౌటే లక్ష్మణ్ 50కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిల్లకూరి నరసయ్య, తాళ్లపల్లి ప్రవీణ్, చిన్న వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, ఎనబోయిన వెంకటేష, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌటె ఫౌండేషన్ నిర్వాహకులు గౌటే లక్ష్మణ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

పరిమితికి మించి ఎక్కిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆటో డ్రైవర్లు పరిమితికిమించి ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే అలాంటి వారిపై కఠినచర్యలు ఉంటాయని కొండమల్లెపల్లి ఎస్ఐ రాముర్తి అన్నారు. గురువారం ఉదయం 6 గంటలసమయంలో పెల్లి పాకల గ్రామం నుంచి ఆటోలో 20 మంది కూలీలను ఎక్కించుకొని చింతపల్లి వైపుకు పోలీస్ స్టేషన్ ముందుగు వెలుతుండడంతో అట్టి ఆటోను పట్టుకొని ఆటో డ్రైవర్ వడ్య హనుమంతు పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఇతర వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించిన మద్యం మద్యం సేవించిన వాహనాలను అతివేగంగా నడిపిన అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఎంజీయూ పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ రెండవ సెమిస్టర్ రెగ్యులర్, పీజీ మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ ఫలితాలను ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ గురువారం విడుదల చేశారు. పీజీ రెండవ సెమిస్టర్లో 1143 మంది విద్యార్థులకు గాను 62.9 శాతం ఉతీర్ణత సాధించగా, పీజీ మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్లో మొత్తం 261 మంది విద్యార్థులకు గాను 46.13 శాతం ఉతీర్ణత పొందినట్లు సిఓఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాలా రవి, అడిషనల్ కంట్రోల్ డా లక్ష్మి ప్రభ, సంధ్యారాణి, కోఆర్డినేటర్లు డా బిక్షమయ్య, డా రమేష్ పాల్గొన్నారు.

గతంలో పనులకే ఎమ్మెల్యే శంకుస్థాపన

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గతంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన పాత పనులకే ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్రెడ్డి శంకుస్థాపనలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు విమర్శించారు. గురువారం ఆయన భువనగిరి పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూర్ నుండి, ముస్యలపల్లి వయా సికింద్రనగర్ వరకు బండసోమారం నుండి వీరవెల్లి వరకు సురేపల్లి నుండి పచ్చర్లబొండు తండా వయా చందుగానితండా వరకు ఎర్రంబెల్లి నుండి కంచనపల్లి వయా మాధవనగర్ వరకు ఆ గ్రామాల్లో బీటీ రోడ్డు గతంలో అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిందన్నారు. వాటిని ఇప్పుడు మళ్లీ ప్రారంభించడమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు సుబ్బారు బీరు మల్లయ్య, సందెల సుధాకర్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు కిరణ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్ గౌడ్, మాజీ రైతు సమన్వాయ అధ్యక్షుడు కంచి మల్లయ్య, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, బీఆర్ఎస్ నాయకులు ఈర్ల కృష్ణ, తోటకూర సురేష్ యాదవ్, సుబ్బూరి రమేష్, ర్యాకల నర్సింహాలు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-చింతపల్లి

మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను గురువారం మండల విద్యాధికారి నీరుడు అంజయ్య , ప్రధానోపాధ్యాయులు ఆర్ లక్ష్మి విడుదల చేసి పరీక్ష నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిమాట్లాడుతూ సైన్స్ విజ్ఞానం ద్వారా విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలని అలాగే మూఢనమ్మకాలను విడనాడాలన్నారు. ఈ చెకుముకి పరీక్ష నందు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు వీటి నగర్, కురుమేడు, కురంపల్లి, వింజమూరు, గడియ గౌరారం, తీదేడు, చింతపల్లి , ప్రైవేటు పాఠశాలలు శాంతినికేతన్ మాతృశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నల్ల నరసింహ పరీక్ష ఫలితాలు ప్రకటిస్తూ ప్రభుత్వ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ వీటి నగర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, ప్రైవేటు పాఠశాలల విభాగంలో శాంతి నికేతన్ వీటి నగర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచినట్లుగా ప్రకటించారు. మొదటి స్థానాలలో నిలిచిన ఆయా పాఠశాలల విద్యార్థులు నవంబర్ 28 వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే జల విజ్ఞాన వేదిక చెకుముకి పరీక్షల్లో పాల్గొనాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ చింతపల్లి ప్రధానోపాధ్యాయులు ఆర్ లక్ష్మి మాట్లాడుతూ మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చెకుముకి మండల స్థాయి పరీక్ష లలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. పాఠశాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నల్లనర్సింహ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుందరయ్య కృష్ణారెడ్డి అనంత్ రెడ్డి కిషన్ లాల్యా,దగిరి నారాయణ ఆనంద్ బాబు వేణు ఉషారాణి చందులాల్అ,మీర్ అలీ, సైదులు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్యూటీఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చింతపల్లి

టీఎస్ యూటీఎఫ్ నల్గొండ జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ను గురువారం స్థానిక జెడ్పీహెచ్ఎస్లో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేది ఆదివారం రోజు నార్కట్ పల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగే 6వ జిల్లా మహాసభలకు మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, జిల్లా ప్రతినిది డి.సుందరయ్య, ఎస్.కె.సులేమాన్, బి.కృష్ణయ్య , కిషన్ లాల్, మల్లేశం, ఏడుకొండలు ఉషారాణి, సంధ్యారాణి, భాగ్యమ్మ ,అర్చన, శ్రీలత, వాణి కుమారి, పద్మ హేమ,సువర్ణ భాగ్యలక్ష్మి,ఎన్.వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, అభిలాష్, పుష్పలత, అనురాధ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలపై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-కట్టంగూర్

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయాలపై రాష్ట్ర సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కట్టంగూరులో వేముల పుష్ప కళా బృందం ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జి.ప్రసాద్, ఎంపీడీవో జ్ఞానప్రకాష్ రావు,నాయకులు రెడ్డిపల్లి సాగర్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్, సిబ్బంది సుకన్య, సైదమ్మ, జానకిరాములు, సత్తయ్య, నర్సింహ్మా,మైసయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

టాలెంట్ టెస్ట్లో శాస్త్ర విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్లో స్థానిక శాస్త్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు కే. హరిత, కె యశ్వంత్ రెడ్డి, కె అభిలేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి టెస్ట్కు ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఎం చంద్రశేఖర్, డైరెక్టర్ ఎల్ సరితారెడ్డి, ఏవో నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షునిగా నాంపల్లి సైదులు

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల అధ్యక్షునిగా నాంపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి పెండెం గంగాధర్, ఉపాధ్యక్షులుగా బొమ్మరబోయిన సైదులు, ఉపాధ్యక్షురాలు కత్తుల మమత, కోశాధికారి రావిరాల రమేష్, లు మండలంలోని బంగారిగడ్డ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల మహాసభ లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు జిల్లా ,రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడమే కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికలలో మన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని విద్యాశాఖ అభివృద్ధిలో మండల శాఖ సహకారం చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రామలింగయ్య , గేర నరసింహ మరియు ఇతర ఉపాధ్యాయులు ఎండి ఖైరుద్దీన్, కే సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల స్థాయినుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చు కోవాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక మండల విద్యాధికారిని వెంకటమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన మండల స్థాయి చెకుముకి పరీక్ష పేపర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామీణ పేద విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక బాలల సైన్సు మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతోందన్నారు. టీఎస్ యుటిఎఫ్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు విద్యార్థులను ఈ సంబురాలు ద్వారా భాగస్వాములను చేస్తున్నమన్నారు. అనంతరం మండల స్థాయిలో పరీక్ష నిర్వహించారు. ప్రథమ స్థానం పొందిన పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య సౌజన్యం తో మెమెంటో లను మండల విద్యాధికారి వెంకటమ్మ అందజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీలత,లక్ష్మి, అనంత రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సురేష్ కుమార్,వెంకటయ్య, వెంకటేశ్వర్లు,వెంకట రాములు,నాగేశ్వరరావు, యాదగిరి ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసమ్మ మృతికి రవీందర్ సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లా శ్రీనివాస్-వెంకన్న మాతృమూర్తి నరసమ్మ మృతి మృతి చెందింది. గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 23వ తేదీన జిల్లాలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్లో జరగబోయేటటువంటి మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలంలు అన్నారు. గురువారం పట్టణంలోని పాలసీతల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని ఎస్సీ వర్గీకరణకు కొంతమంది శక్తులు అడ్డుపడుతున్నారని అలాంటి వారికి ఈ సభతోనే తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కురుమేటి వెంకటరమణ, ఆదిలాల రమేష్, మండల అధ్యక్షులు అందుగుల తిరుపతయ్య, వి. విజయ్ లింగం, ఏ.సైదులు, ఎం. నరేందర్, క్రాంతి కుమార్, ఏ. గుణ, ప్రసాదు, చంటి తదితరులు పాల్గొన్నారు.

నరసమ్మ మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లా శ్రీనివాస్-వెంకన్న మాతృమూర్తి నరసమ్మ మృతి చెందడంతో వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జన విజ్ఞాన వేదిక తెలంగాణ 2024 చెకుముకి టాలెంట్ టెస్ట్ .మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి నందు గురువారం పరీక్ష నిర్వహించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు , ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ .టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. .ప్రైవేట్ పాఠశాల నుండి శ్రీ చేతన హై స్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. .తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మనబోలు విద్యార్థులు ఎంపిక అయ్యారు . ఎంపిక కాబడిన స్కూల్ విద్యార్థులు నల్గొండలో నవంబర్ 28 తారీఖున జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పాల్గొనవలసి ఉంటుందని నిర్వాహకులు యూటీఎఫ్ మండల అధ్యక్షులు నర్రా రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విజయపాల్, సైదయ్య, కృష్ణ, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం నోముల గ్రామంలో బుధవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్ నోముల చైర్మెన్ కనుకు వెంకట నారాయణ మదిరాజ్ జెండా ఆవిష్కరించారు. మత్స్యకారుల సమస్యల పై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నందుకు ప్రభుత్వానికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాంభానేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు దాసరి బిక్షపతి, కార్యదర్శి, నిదుర రమేష్, డైరెక్టర్లు దేశగాని వేణుకుమార్, బండారి బాలకృష్ణ, చెవ్వ నాగరాజు, చెవ్వ పెద్ద వెంకన్న, సభ్యులు- దాసరి తిరుపతమ్మ, చెవ్వ ఆధిలక్ష్మమ్మ చెవ్వ నర్సమ్మ చెవ్వ రాంమూర్తి, దామర చెర్ల రాములు, పెద్ది గోపి , చెవ్వ సైదులు, దాసరి శ్రీను, దాఫల వెంకన్న, నూక ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

నవతెలంగాణ-నకిరేకల్

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి సైన్స్ సంబరాలను నిర్వహించారు. తెలుగు మీడియం విభాగంలో నోముల జడ్పీహెచ్ఎస్ , ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జెడ్పీహెచ్ఎస్ తాటికల్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, ప్రైవేట్ పాఠశాల విభాగంలో శాస్త్ర పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, మండల విద్యాధికారి మేక నాగయ్య, డాక్టర్ చేతరాజు రవి కిరణ్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ యాదయ్య హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక బాధ్యులు తమ ప్రచురణ విభాగం లోని పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్, నల్లగొండ జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య, ఒంటెపాక నగేష్, కోకిల, చల్లోజు శ్రీనివాస్, విజయలక్ష్మి, వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్యకారులు, మత్స్యకార్మికులు సమస్యలు పరిష్కరించాలి

- **జిల్లా కార్యదర్శి మురారి మోహన్**
- **లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం**

నవతెలంగాణ-కట్టంగూర్

దేశవ్యాప్తంగా మత్స్యకారులు, మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నవంబర్, డిసెంబర్ నెలలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని అందులో భాగంగా తెలంగాణలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మత్స్య కారులు, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్ తెలిపారు. గురువారం మండలంలోని ఈదులూరు గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దేశంలో మత్స్య వృత్తి జీవనాధారంగా ఐదు కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని, మత్స్యకారులు, కార్మికుల వల్ల దేశానికి ఏటా కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం వస్తుందని అయినా వారి సమస్యల ను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు.మైదాన ప్రాంత మత్యకారులు, సముద్రతీర ప్రాంత మత్స్యకారులు, చేపల మార్కెట్లలో హెల్పర్లు, రీటెయిల్ వ్యాపారం చేసేవారు, చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు, ఇతర అనుబంధ రంగాలపై కోట్లాదిమంది పనిచేస్తున్నారని వారికి సరైన ప్రోత్సాహం అభివృద్ధి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మత్స్య సొసైటీల జిల్లా డైరెక్టర్ తవిడబోయిన అజయ్ కుమార్, గుడిసె రమేష్, తవిటి నాగార్జున, నార్ల యాదయ్య, నార్ల సత్యనారాయణ,తవిడ బోయిన తిరుమలేష్, నీలం శివకృష్ణ, తవిడబోయిన నాగేష్, పొన్నబోయిన రామకృష్ణ,నార్ల వీరభద్రం పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన గాంధీజీ విద్యార్థులు

- **చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు ఘన సన్మానం**

నవతెలంగాణ-చండూరు

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నిర్వహించే మండల స్థాయి టాలెంట్ పోటీ పరీక్షలలో మండలంలోని అన్ని పాఠశాలలు పాల్గొనగా, గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివప్రియ (10 వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి) , యం.ఇందు (8వ తరగతి) విజయదుందుభి మ్రోగించి మండల మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అభినందించి, జ్ఞాపికలను అందచేసారు. ఈ నెల 28 వ తారీఖున జిల్లా కేంద్రం నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో గాంధీజీ పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయకుమారి,యాదగిరి, విజయ్ పాల్గొన్నారు.

నూరేండ్ల నా ఊరు పాట కోసం గాయనీ, గాయకుల ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్



ప్రముఖ సినీగేయ రచయిత, వాగ్గేయకారుడు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేళ్ల నా ఊరు అనే గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయకుల ఎంపిక అనంతరం పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమం పాట ప్రదర్శన నిర్వహించే నిమిత్తం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద ఎత్తున గాయనీ గాయకుల ఎంపిక పూర్తయింది. నకిరేకల్ లోని గీతా భవన్ లో నిర్వహించిన ఈ ఎంపిక కార్యక్రమానికి గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్ తో పాటు వేముల పుష్ప, ఏపూరి సోమన్న, కోదారి శ్రీనివాస్, అంబటి వెంకన్న తదితరులు హాజరై పాట నేపథ్యాన్ని గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలికి తీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో అనేక జిల్లాలు తిరుగుతూ నల్లగొండ జిల్లాకు రావడం జరిగిందన్నారు. నిజంగా ఈ పాట పాడడంలో ఎంపికైన గాయని గాయకులు అదృష్టవంతులని రేపటి చరిత్రలో భాగస్వాములు అవుతారన్నారు. ఈ కార్యక్ర మంలో గేయ రచయిత తెలంగాణ ఉద్యమ కవి వరంగల్ శ్రీనివాస్ మాటలు వర్ధమాన గాయని గాయకులను ఆలోచింపజేసేవిగా ఉన్నాయని ఏపూరి సోమన్న పాడిన పాట ప్రేక్షకులను ఉర్రూత లూగించింది.ఈ కార్యక్రమంలో మద్దెల సందీప్, జూపాక శివ, గూడూరు మహేష్, లతీఫ్, రాయి వసంత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో మండల ఉపాధ్యాయులకు చోటు

నవతెలంగాణ-రాజపేట

యాదాద్రి భువనగిరి జిల్లా పీఆర్టీయూటీఎస్ కార్యవర్గంలో రాజపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారని మండలశాఖ అధ్యక్షులు సుబ్బరాజు గురువారం తెలిపారు. రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన ఇప్ప సంజీవులు, జక్కుల ప్రభాకర్‌లను అసోసియేట్ అధ్యక్షులుగా, దూది వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బట్టికాడి స్వరూప ఉపాధ్యక్షులుగా, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాగుల రవీందర్, పారుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పొట్టబత్తిని రాంప్రసాద్‌లను కార్యదర్శులుగా ఎన్నిక అయినట్లు వివరించారు. వీరికి రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్, మండలం అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు అభినందనలు తెలియజేశారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-చిట్యాల

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను గురువారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఆ వేదిక మండల శాఖ అధ్యక్షులు దాసరి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సైదా నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ స్వావలంబన కోసం సైన్స్ అనే లక్ష్యంతో ఏర్పడిన జన విజ్ఞాన వేదిక తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సమగ్ర శిక్ష సహకారంతో చకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ మాజీ సభ్యులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ బాల బాలికల విద్యా విజ్ఞానం వికాసం కోసం చెకుముందు టాలెంట్ టెస్ట్ ఉపయోగపడతాయన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లకు ప్రభుత్వ పాఠశాలలను 36 మంది విద్యార్థులు లు ప్రైవేట్ పాఠశాలల నుండి 21 మంది హాజరైనట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విభాగంలో ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ వెలిమినేడు, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ నెరడ ప్రైవేట్ పాఠశాల విభాగంలో ప్రథమ బహుమతి గ్రీన్ గ్రో స్కూల్ చిట్యాల బహుమతి ఠాగూర్ విద్యాలయ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు . మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు నవంబర్ 28వ తేదీన జిల్లా స్థాయిలో పాల్గొనాలని జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 14 15 తేదీల్లో ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోగి కార్ మాధవి నేరడ ప్రధాన ఉపాధ్యాయులు గుత్తా రామ్మోహన్, ఠాగూర్ విద్యాలయం ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, గట్టు అలెగ్జాండర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరీఫైర్ మిషన్ బహూకరణ

చిలుకూరు: పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యార్థం కోసం గురువారం మండలంలోని ఆచార్లగూడెం ప్రాథమిక పాఠశాలకు ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ ములుగురి నాగరాజు రూ.18 వేల విలువగల ప్యూరి ఫైర్ మిషన్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక అనారోగ్య సమస్యలకు త్రాగునీరే కారణమవుతున్నందున స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో పాఠశాలకు బహూకరించానన్నారు. గతంలో రూ.7వేల విలువ గల ఇంగ్లీష్ మీడియం బుక్స్ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కళ్ళు రామిరెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మైలార్ శెట్టి నాగమణి విబికే కీత రత్నకుమారి, మాజీ సర్పంచ్ సారెడ్డి వినోద వీరారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ అంబటి సైదిరెడ్డి పాల్గొన్నారు.

పశు గర్భస్థ వ్యాధి శిబిరం

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య సంవర్ధక శాఖ సహకారంతో పశుగర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించినట్టు మండల పశువైద్య అధికారి ఆనంతుల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా 14 ఎదకురాని, 16 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయినా పశు వైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణాధికారి షేక్ సత్తార్, అనాజీపురం పశువైద్య సహాయకులు డి రవి, గోపాలమిత్రలు వెంకన్న, మహబూబ్ అలీ, నగేష్, రైతులు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి చెకుముకి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి వారిలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి చెకుముకి టాలెంట్ ఎంతో దోహదప డుతుందని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ప్రజల్లో శాస్త్ర సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అన్నారు. విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో శాస్త్ర ప్రచారం శాస్త్ర దృక్పథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి బాల్యం నుంచే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మండల స్థాయి ప్రతిభా పరీక్షలకు 17 పాఠశాలల నుండి 51 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం,ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం ప్రథమ స్థానం వెంపటి ద్వితీయ స్థానం ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి ప్రథమ స్థానం గొట్టిపర్తి ద్వితీయ స్థానం గురుకుల విభాగంలో టిజీఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు.వీరికి మండల కేంద్రంలోని మణికంఠ బుక్ స్టాల్ యజమాని తొట్ల సుధాకర్ బహుమతులు ప్రధానం చేయగా వాటిని మండల విద్యాశాఖ అధికారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు చెకుముకి కన్వీనర్ ఎడ్ల గోపయ్య మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీ లో ఆత్మకూరు ఎస్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కె. చందన, కె. మేఘన టీ హర్ష ప్రథమ స్థానంలో నిలవగా వారిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కూడా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారిని కూడా అభినందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు పీ. శ్రీధర్, తిరుమలేష్, బాలు, సంతోష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాతర్లపహాడ్ వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన కవి, గాయకులు ఆరెంపుల జానయ్య కు హైదరాబాద్ ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ నెల 20 న హైదరాబాద్ లోనీ అల్లైడ్ ఆర్టిస్టు ఆరిటోరియం లో జరిగిన కార్యక్రమంలో సాహిత్య వేత్తలు మా అసోసియేషన్ చైర్మన్ , ప్రభుత్వ అధికారులు ల చేతుల మీదుగా డాక్టరేట్ పొందారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విల్సన్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ సెక్రటరీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, డాక్టర్ విల్సన్ డాక్టర్ చింతకుంట మాణిక్ రావు ,ఫిలిం హీరో మా ఈసీ నెంబర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఫిల్మ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్, సింగర్ లు,సాహిత్య వేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యార్థులు పాఠశాల దశ నుండి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులు పాఠశాల దశ నుండి సామాన్య శాస్త్రం పై పట్టు సాధించి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బి.రాములు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకి ఇలాంటి పరీక్షల ద్వారా ప్రతిభ ను సృజనాత్మాకత ను వెలికి తీయవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫోరమ్ అఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు రాజన్న, ఇరుగు సోమయ్య , షాబుద్దీన్ నలమాస శ్రీనివాస్ రాములు ఝాన్సీ ఉమ మైబూబ మాధవి బిక్షం ఉమేష్ రెడ్డి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

నవ తెలంగాణ -నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మాతంగి సైదులు, మండల విద్యాధికారి పుట్లూరీ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు గురుకుల పాఠశాలలు పాల్గొన్నాయి. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల ప్రథమ స్థానం, గురుకుల పాఠశాలల విభాగంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాల ప్రథమ స్థానం, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పినాకిల్ పాఠశాల ప్రథమ స్థానం, తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ మేడవరం ప్రథమ స్థానం సంపాదించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి పాఠశాలలకు మెమెంటోలను అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ విజయకుమార్, శ్యాంబాబు, ఆర్ సత్యనారాయణ, ఆర్ శ్రీనివాస్, ఎం మాధవి, పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పెన్ పహాడ్

టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని హెచ్ఈఓ బి.శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన టీబీ నిర్ధారణ పరీక్షల క్యాంపులో ఆయన మాట్లాడారు. టీబీ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అది ప్రాణాంతకమయ్యే అవకాశం ఉందని టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ, జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ క్యాంప్ లో 16 మంది అనుమానితులను గుర్తించి వారి నుండి పరీక్ష నిమిత్తం తెమడ నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సైదమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఆశాలు రమాదేవి, లలిత, రమణ, శారద, అలివేలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



సృజాత్మకతను పెంచేలా చెకుముకి టాలెంట్ టెస్టు

నవతెలంగాణ-పెన్ పహాడ్

సృజాత్మకతను పెంచేలా చెకుముకి టాలెంట్ టెస్టు ఉందని మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు నకిరెకంటి రవి అన్నారు. మండల స్థాయి చెరుముఖి పోటీలను మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించగా.. విజేతలైన వారిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జెడ్పీ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ విద్యార్థులు ఎం హర్షిత్, ఎం శ్వేత, శ్రీహర్ష ప్రథమ స్థానం సాధించగా, రెసిడెన్షియల్ విభాగంలో మహాత్మ జ్యోతిభా పూలే గురుకుల విద్యార్థినిలు శిరీష, శ్రావ్య, ఉపాస్య లు ఎంపిక కాగా, తెలుగు మీడియం విభాగంలో జెడ్పీ ఉన్నత పాఠశాల గాజులమల్కాపురం విద్యార్థినిలు మోత్కూరు సిరి, బండి ప్రవల్లిక, చెరుకుపల్లి అనితలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారం పవిత్ర పాల్గొన్నారు.

షోరూం ప్రారంభోత్సవానికి ఎంపీ రఘునందన్‌రావుకు ఆహ్వానం

నవతెలంగాణ-రాజపేట

ఎస్ఎస్ ఈకో మోటార్స్ షోరూం ప్రారంభోత్సవానికి మెదక్ ఎంపీ రఘునందనరావుకు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. రాజపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన భీమ గాని శివగౌడ్, భాస్కర్ గౌడ్‌లు ఆహ్వాన పత్రికను ఎంపీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బసంతాపురం బూత్ అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు భీమ గాని శివగౌడ్, రాజపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి మెండు మణికుమార్ రెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ వడ్లకొండ శివ తదితరులున్నారు.

ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం రాజాపేట మండల అధ్యక్షులు పులి చంద్రమౌళి పిలుపు మేరకు మత్స్య శాఖ నేమిల ముదిరాజ్ సంఘంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజులు పాల్గొన్నారు. మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు.

ఐఏఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- **ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి**

నవ తెలంగాణ-సూర్యాపేట



వరంగల్ జిల్లా కేంద్రంలో ఈనెల 30, డిసెంబరు 1న జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ రెండవ రాష్ట్ర మహాసభలకు జిల్లా కేంద్రం నుండి న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్ తొగిటి మురళి లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టరు ను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఏఎల్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు చట్టాలు, హక్కులు అమలుకై నిరంతరం కృషి చేస్తుందన్నారు. జూనియర్ న్యాయ వాదులకు స్టైఫండ్, హౌసింగ్ స్కీమ్, వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. అలాగే జూనియర్ మహిళా న్యాయవాదులకు ఆర్థిక సహకార ప్రోత్సహించాలన్నారు. వృత్తిలో ఎదురవుతున్న సవాళ్ళు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన చట్టాలపై అవగాహనకు రాష్ట్ర మహాసభలో చర్చించి తీర్మానాలు రూపొందించనునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ గౌరవ అధ్యక్షులు నాతి సవేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డప్పు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు బిక్షమయ్య గౌడ్, వివి రావు, వేణుగోపాల్ రావు, పెండెం వాణి, కంచర్ల సతీష్ కుమార్, యరగాని వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ,వీరేష్ నాయక్, అనంతల సందీప్, ఢాకా శ్రీనివాస్, డి కిషోర్, ఏడిండ్ల అశోక్, పోలోజు మధు, సుంకరి రవి, ఎం.గోపి ,న్యాయవాదులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు

- **బీఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్**

నవతెలంగాణ -నేరేడుచర్ల



సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని బి ఆర్ ఎస్ నేత రాపోలు. నవీన్ కుమార్ అన్నారు.గురువారం నేరేడుచర్లలో సందర్శనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వానికి ఎందుకు అంత అలసత్వమని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందని అందువల్ల ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని దీనికి ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని, పిల్లలపై ఎంతో ఆశలు పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లోనూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ చేర్పిస్తున్నారని, ప్రభుత్వం అన్ని గురుకుల మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే అందుకు సంబంధించిన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఆయన తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు.

లాలునాయక్‌ని పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని తునికినూతల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జటావత్ లాలునాయక్ ఇటీవల పక్షవాతం వాతం వచ్చి బాధపడుతున్నాడు .విషయం తెలుసుకున్న మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు గురువారం తునికినూతల కి వచ్చి లాలునాయక్ని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. వారివెంట మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి ,గడ్డం సాగర్ రెడ్డి ,మన్య ,బిచ్చాలు ,లిమ్మ ,శంకర్, నాగ ,దేవు ,ముని తదితరులు ఉన్నారు.

అక్రమంగా బెల్లం, పటికను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నాటుసారాకు ఉపయోగించే బెల్లం, పటికను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20న మాడ్గులపల్లి టోల్‌గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఆశోక్ లేలాండ్ ప్లస్ ట్రాలీ ఆటోలో మాడ్గులపల్లి మండలం ఇర్కిగూడెం గ్రామానికి చెందిన డేగల రమేష్, లోట్లపల్లి మహేష్ అనే వ్యక్తులు వాహనంలో నాటుసారాకు ఉపయోగించే 944కిలోల బెల్లం, 120 కిలోల పటికను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బెల్లం, పటికను, వాహనాన్ని స్వాదీనం చేసుకోని రమేష్, మహేష్‌లపై కేసు నమోద చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు ఎస్‌కె.పర్వీన్, వై.లావణ్య, రాఘవేందర్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రభువరం, నరేష్‌లు ఉన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవరుచుకోవాలి

ఎంఈవో బాలునాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పాఠశాల స్థాయి నుంచే శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని ఆలవరుచుకోవాలని ఎంఈవో బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బకల్‌వాడి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పరీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పదాన్ని విద్యార్థులు, ప్రజలు అలవరుచుకునేందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక సేవలను ఆయన అభినందించారు. గ్రామీణ పేద విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునీక విజ్ఞాన శాస్త్ర అంశాలను పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక బాలల సైన్స్ మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతుందని, ఈ పత్రిక నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబురాలు పేరుతో ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి పరీక్షలు దోహదపడుతాయన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటోలు అందచేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరిగే పరీక్షకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, గణేష్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, రమణారెడ్డి, కోటయ్య, గుడిపాటి కోటయ్య ఉస్మాన్ అలీ, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్, కర్నాటి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మళ్లా, కస్తూరి ప్రభాకర్, నల్లమేకల వెంకయ్య, విజయ్, డి.శ్రీను, నాగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.